వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 22, ఆగష్టు 2025 16 పేజీలు





## రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల బస్సు భవన్ ముట్టడి విజయవంతం

16 లో..

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ.. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5 కోట్ల 87 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ ఎఫ్ సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయం తోబల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎన్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు, అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంట కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్ 42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గాలో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.

2 లో..




2వ పేజీలో...

## దేశ శాస్త్ర, సాంకేతిక ఫలాలు అందరికి అందాలి

- దేశాభివృద్ధిలో సైన్స్ కీలకం
- కేయూలో మూడురోజుల జాతీయ సైన్స్ కాంగ్రెస్ సక్సెస్
- సైన్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రొ.సిహెచ్.మోహన్‌రావు

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 21 ప్రభాతవార్త : దేశంలో ప్రతీ ఒక్కరికి శాస్త్ర, సాంకేతిక ఫలాలు అందాలని దేశాభివృద్ధిలో సైన్స్ కీలకం అని తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు, హైదరాబాద్ సీసీఎంబీ మాజీ డైరెక్టర్ ప్రొ.సిహెచ్.మోహన్‌రావు ఆకాంక్షించారు. గత మూడురోజులుగా కేయూలో నిర్వహిస్తున్న సైన్స్‌కాంగ్రెస్ ప్లీనరీలు, సదస్సులు, టెక్నికల్స్ సెషన్‌లు ముగిసాయి.

### బోనమెత్తిన న్యూ శాయంపేట

# తెలంగాణలోనే వినూత్నం

2వ పేజీలో...

### గురువారం ఊరంతా బోనాలు ఘనంగా న్యూ శాయంపేట పోచమ్మ బోనాల పండుగ



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్రంలోనే న్యూ శాయంపేట పోచమ్మ పండుగకు ప్రత్యేకత ఉంది. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో బుధవారం, శుక్రవారం లేదా ఆదివారం మాత్రమే పోచమ్మ బోనాల పండుగ చేసుకుంటారు. కానీ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 డివిజన్ న్యూ శాయంపేట ప్రజలు వినూత్నంగా ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి గురువారం ఊరు ఊరంతా పోచమ్మ పండుగ ఘనంగా జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత కొన్ని వందల ఏళ్లుగా ఇక్కడ ఆనవాయితీగా ప్రత్యేకంగా పోచమ్మ పండుగ చేసుకుంటున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

### వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5.87 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వరంగల్ బ్యూరో, 21 ఆగస్టు, ప్రభాత వార్త :** అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రూ 5 కోట్ల 87 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అందులో జిడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘ, జనరల్ ఫండ్ నిధులు, ఎస్ ఎఫ్ సి పథకాల క్రింద రూ. 4 కోట్ల 87 లక్షల వ్యయం తోబల్దియా పరిధి 32 వ డివిజన్ బి ఆర్ నగర్ లో బస్తి దవాఖాన, ఎన్ ఎన్ నగర్ లో సిసి రోడ్లు, జ్యోతినగర్ లో సిసి రోడ్లు, అంబెడ్కర్ భవన్ కమ్యూనిటీ హాల్, బీరన్నకుంట కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు, 28వ డివిజన్ బట్టలబజార్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిచెన్ షెడ్ 42 డివిజన్ రంగశాయిపేట లో నిర్మించనున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పనులకు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో కోటి రూపాయల వ్యయంతో మాషుఖ్ రబ్బానీ దర్గా లో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.బీరన్నకుంట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంత్రి, మేయర్, కలెక్టర్, కమిషనర్ మధ్యాహ్నం భోజనం వడ్డించారు.కరీమాబాద్ పరపతి సంఘ భవనంలో లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు అనంతరం కరీమాబాద్ లోని ఫంక్షన్ హాల్ లో, రంగషాయిపేట కమ్యూనిటీ హాల్ లో జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.కొత్త రేషన్ కార్డుల కోసం తెలంగాణ ప్రజలు గత పది సంవత్సరాల నుండి ఎదురు చూశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల సమస్యల మీద దృష్టి సారిస్తున్నారని, అందుకే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రేషన్ ద్వారా దొడ్డు బియ్యం ఇచ్చిందని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చాక పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. నూతన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రేషన్ కార్డు మంజూరైన వారికి వెంట వెంటనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నట్లు, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి వివరించారు.సంక్షేమ వసతి గృహాల్లో 40!! మిస్ చార్జీలతోపాటు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు



పెంచామని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తూ పౌష్టికాహారం అందించే దిశగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పూర్తి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ అక్షయపాత్ర వారి ద్వారా జిల్లాలోని 123 ప్రభుత్వ పాఠశాలలో మొదటి విడతలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కల్పిస్తున్నట్లు, అందులో భాగంగా కరీమాబాద్ లోని బీరన్నకుంటతో పాటు 55 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వడ్డించడం జరిగిందన్నారు. దశలవారీగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తామన్నారు. వరంగల్ మహా నగరాన్ని హైదరాబాద్ మాదిరిగా సమగ్ర అభివృద్ధి చేయుటకు గాను మామునూరు విమానాశ్రయం, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఏర్పాటుకు ముందుకెళ్తున్నామని మంత్రి తెలిపారు. వరంగల్ నగరాన్ని ముంపు నుండి నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. దేవదాయ శాఖ మంత్రిగా ఉన్న తాను ప్రణాళిక బద్ధంగా జిల్లాలోని అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దశాబ్ద కాలం నుండి వేచి చూస్తున్న రేషన్ కార్డుల ఎలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా సాకారం అయిందన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు అర్హత కల లబ్ధిదారులకు 6815 నూతన రేషన్ కార్డులు, మంజూరు చేసి, 26766 కుటుంబ సభ్యుల పేర్లను రేషన్ కార్డులు నమోదు చేయడం జరిగిందన్నారు.తూర్పు నియోజకవర్గంలో 2690 కొత్త రేషన్ కార్డులను, రేషన్ కార్డులలో 7592 కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేయడం జరిగిందని, మీసేవ, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న పరిశీలన పూర్తయిందని అర్హత గల వారికి అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బోనమెత్తిన న్యూ శాయంపేట

# తెలంగాణలోనే వినూత్నం

### గురువారం ఊరంతా బోనాలు

### ఘనంగా న్యూ శాయంపేట పోచమ్మ బోనాల పండుగ

**వరంగల్ బ్యూరో, 20 ఆగస్టు, ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్రంలోనే న్యూ శాయంపేట పోచమ్మ పండుగకు ప్రత్యేకత ఉంది. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో బుధవారం, శుక్రవారం లేదా ఆదివారం మాత్రమే పోచమ్మ బోనాల పండుగ చేసుకుంటారు. కానీ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 డివిజన్ న్యూ శాయంపేట ప్రజలు వినూత్నంగా ప్రతి సంవత్సరం శ్రావణమాసం చివరి గురువారం ఊరు ఊరంతా పోచమ్మ పండుగ ఘనంగా జరుపుకోవడం ఇక్కడి ప్రత్యేకత కొన్ని వందల ఏళ్లుగా ఇక్కడ ఆనవాయితీగా ప్రత్యేకంగా పోచమ్మ పండుగ చేసుకుంటున్నారు. నిన్న శ్రావణ మాసం చివరి గురువారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని న్యూ శాయంపేట డివిజన్ ప్రజలు పోచమ్మ పండగ ఘనంగా జరుపుకున్నారు. వివరాల్లోకి వెళితే గ్రేటర్ వరంగల్ డివిజన్ ప్రజలు శ్రావణ మాసం చివరి గురువారం కులమతాలకు అతీతంగా ఎంతో భక్తి శ్రద్ధలతో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. ఎక్కడ లేని విధంగా ఇక్కడ దేవత స్వయంభుగా దర్శనమిస్తోంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఘనంగా ప్రజలు దసరా పండుగను జరుపుకుంటారు... కానీ ఇక్కడ ఈరోజు జరిగే బోనాల పండుగ అత్యంత వైభవంగా ప్రతి ఇంట్లోనే ఆడబిడ్డలను బంధు వర్గాలను ఆహ్వానించి అందరూ కలిసి అమ్మవారికి మొక్కులు సమర్పించుకోవడం ఇక్కడ విశేషం. నగరమంతా పాశ్చాత్య పోకడలతో కొత్త పుంతలు తొక్కుతున్న నగరానికి కూతవేటు దూరంలో ఉన్న న్యూ శాయంపేటలో మాత్రం పూర్తి గ్రామీణ వాతావరణాన్ని కల్పిస్తోంది. ఇక్కడ గ్రామస్తులంతా పూర్తిగా వ్యవసాయం మరియు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ ఉంటారు ప్రధానంగా పోచమ్మ పండుగ ప్రధాన పూజారులుగా వ్యవహరిస్తుంటారురథయాత్రతో పోచమ్మ పండుగ ప్రారంభం.. అమ్మవారి ప్రతిమను మేకల బండిలో అన్ని కులాల వారు ఊరేగింపుగా తీసుకెళ్లి ఘనంగా రథయాత్ర జరుపుతారు.. రథయాత్ర ప్రారంభమయ్యే ముందు స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో నగరంలోని అతిరథ మహారథులు హాజరయ్యారు. రథయాత్ర డివిజన్లోని ప్రతి వీధికి వెళుతుంది ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు గ్రామంలోని అన్ని కులాల వారు పిల్లాపాపలతో బంధుమిత్రులతో అమ్మవారి దర్శనం చేసుకుని కోరిన కోరికలు తీర్చేయాలని పోచమ్మ తల్లికి భవనంతో పాటు మేకలు గొర్రెలు, కోళ్లను బలిచ్చారు.న్యూ శాయంపేటకు ప్రత్యేకం పోచమ్మ పండుగ మామిండ్ల రాజు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేకత కలిగిన పోచమ్మ తల్లి పండుగ మా డివిజన్లో జరగడం మేమంతా అదృష్టంగా భావిస్తాం పోచమ్మ జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారి సహకారంతో త్రాగునీరు రహదారు లు గుడి వద్ద భారీకేట్లతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రక్షణ కల్పించారు. పండుగ విజయవంతం చేసిన న్యూ శాయంపేట డివిజన్ ప్రజలకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ,గ్రామంలోని అన్ని కులాల పెద్ద లకు మనుషులతో పాటు మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్ రావు, మాడిశెట్టి శివశంకర్‌లకు కృతజ్ఞతలు.





# దేశ శాస్త్ర, సాంకేతిక ఫలాలు అందరికి అందాలి

### - దేశాభివృద్ధిలో సైన్స్ కీలకం

### - కేయూలో మూడురోజుల జాతీయ సైన్స్ కాంగ్రెస్ సక్సెస్

### - సైన్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రొ.సహెచ్.మోహన్‌రావు

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

దేశంలో ప్రతీ ఒక్కరికి శాస్త్ర, సాంకేతిక ఫలాలు అందాలని దేశాభివృద్ధిలో సైన్స్ కీలకం అని తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు, హైదరాబాద్ సీసీఎంబీ మాజీ డైరెక్టర్ ప్రొ.సిహెచ్.మోహన్‌రావు ఆకాంక్షించారు. గత మూడురోజులుగా కేయూలో నిర్వహిస్తున్న సైన్స్‌కాంగ్రెస్ ప్లీనరీలు, సదస్సులు, టెక్నికల్స్ సెషన్‌లు ముగిసాయి. ఈసందర్భంగా గురువారం కేయూ ఆడిటోరియంలో వీసీ ప్రొ.కె.ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో సైన్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్‌రావు ముఖ్య అతిథగా హాజరై ప్రసంగించారు. దేశ సర్వోతోముఖాభివృద్ధిలో సాంకేతికరంగం ప్రధానమని, ఏఐ, ఎంఎల్, స్పేస్ రీసెర్చ్, బయోటెక్నాలజీ రంగాలపై ఫలవంతమైన చర్యలు జరిగాయన్నారు. అలాగే మిగతా రంగాల్లో మంచి పరిశోధనలు వచ్చాయని అభినందించారు. కేయూ స్వర్ణోత్సవ సంబరాల వేళ వర్శిటీలో సైన్స్ కాంగ్రెస్ ప్రారంభ సదస్సునిర్వహించడం ప్రత్యేకమని కొనియాడారు. సదస్సుకు అధ్యక్షులుగా వ్యవహరించిన వీసీ కె.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ లెర్నింగ్, షేరింగ్, డిస్కషన్స్‌తో పరిశోధనల్లో నాణ్యమైన పురోగతి సాధిస్తామని చెప్పారు. మూడురోజుల కేయూలో ఆరోగ్యపరిరక్షణ, స్పేస్, క్వాంటం వంటి అనేక అంశాల్లో పరిశోధనలపై కీలకచర్చలు జరిగాయని, భవిష్యత్‌తో వాటి ఫలితాలు వస్తాయని ఆకాంక్షించారు. కేయూ రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం మాట్లాడుతూ శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించి సమాజ అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు వెలువరించాలన్నారు. టీసీఎస్-25 జనరల్‌సెక్రటరీ, ఓయూ మాజీ వీసీ ప్రొ.ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ శాస్త్ర, సాంకేతిక రంగాల పురోగతికి పనిచేస్తుందన్నారు. వర్శిటీలు, పరిశోధనలు పారిశ్రామికరంగాలకు అనువర్తనాలుగా సాగాలని అన్నారు. కేయూ యూజీసీ కోఆర్డినేటర్ ప్రొ.ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, టీపీసీ, టీఎస్‌సీ-25చైర్మన్ ప్రొ.పి.మల్లారెడ్డి, టీసీఎస్-25 సెషన్ కోఆర్డినేటర్ ప్రొ వడ్డె రవీందర్, టీఏఎస్ ఉపాధ్యక్షుడు ప్రొ.సిహెచ్.సంజీవరెడ్డి, నిట్ ప్రొ.కె.లక్ష్మారెడ్డి, సోషల్ సైన్స్ డీన్




ప్రొ.బి.సురేష్‌లాల్ సదస్సు ఉద్దేశాలను కేయూ సైన్స్ డీన్ ప్రొ.జి. హన్మంతు, కేయూ ఫార్మసీ డీన్ ప్రొ.గాదె సమ్మయ్య సదస్సు పీడ్‌బ్యాక్‌ను వివరించారు. సైన్స్‌కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొ.బైరు వెంకట్రామిరెడ్డి మూడురోజుల సదస్సు నివేదికను ప్రవేశపెట్టారు. ఓరల్ ప్రజంటేషన్ ప్రైజ్ డిస్టిబ్యూషన్ ఇంజనీరింగ్ విభాగాల డీన్ ప్రొ.మంచాల సదానందం, పోస్టర్ ప్రజంటేషన్ ప్రైజ్ డిస్టిబ్యూషన్ కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ తాళ్లపల్లి మనోహర్‌ల నేతృత్వంలో నిర్వహించారు. ముగింపు సదస్సుకు స్వాగతంను డా.బి.దీపాజ్యోతి పలుకగా ఫార్మసీ ప్రొ.ఎన్.ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

### - సైన్స్ కాంగ్రెస్ అవార్డుల విజేతలు..:

కేయూలో జరిగిన తెలంగాణ అకాడమీ సైన్స్ కాంగ్రెస్ ఉత్తమ అవార్డులను ప్రధానంచేశారు. ఉత్తమ ప్రజంటేషన్ అవార్డు ఫిజికల్‌సైన్స్‌లో వెంకటరమణ సాధించగా, గణితంలో బెస్ట్ ఓరల్ అభిలాష్, బెస్ట్ పోస్టర్ రాజ్‌కుమార్ సాధించారు. కెమికల్ సైన్స్‌లో బెస్ట్‌ఓరల్ నాగరాజు, బెస్ట్‌పోస్టర్ విక్రమ్ సాధించగా, ఇంజనీరింగ్, గెక్నాలజీలో బెస్ట్ ఓరల్ సతీష్‌కుమార్, బెస్ట్ పోస్టర్ పారిన్ ఫాతిమా సాధించారు. ఫార్మసీలో బెస్ట్ ఓరల్ శిరీష, బెస్ట్ పోస్టర్ ప్రసాద్‌లు సాధించారు. ఎర్త్ సైన్సెస్‌లో బెస్ట్ ఓరల్ శ్రీధర్, పోస్టర్‌సతీష్ సాధించగా, లైఫ్ సైన్స్‌లో బెస్ట్ ఓరల్ డా.బి.అనేదా, బెస్ట్‌పోస్టర్ లక్ష్మీపునీత సాధించారు. అతిథులు విజేతలకు ప్రశంసపత్రాలు అందచేసి అభినందించారు.

# ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా తీజ్

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవర్త



భవిష్యత్ తరాలకు తీజ్ పండుగ ప్రాముఖ్యతను తెలిపాల్సిన బాధ్యత విద్యార్థిపై ఉంది నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం లోని ఎస్సా ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో లంబాడా గిరిజనులు శ్రావణ మాసంలో జరుపుకొనే ముఖ్యమైన పండగ తీజ్ ఈ పండుగను తొమ్మిది రోజుల పాటు యువతి యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయ నృత్యాలు చేసి భక్తిని చాటుకున్నారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా నర్సంపేట సీఐ రఘుపతి రెడ్డి, అమ్మ హాస్పిటల్ డాక్టర్ హిమబిందులు పాల్గొని మాట్లాడుతూ లంబాడా గిరిజన విద్యార్థులకు తీజ్ శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్ తరాలకు తీజ్ పండుగ ప్రాముఖ్యతను తెలిపాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉన్నదన్నారు. బంజారా సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అమ్మ హాస్పిటల్ డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ కళాశాలలో బంజారాల పండగలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు కళాశాల కరస్పాండెంట్ కొయ్యడి సనత్ కుమార్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఈ పండుగను నిర్వహించుకోవడం జరుగుతుందని దీనివలన విద్యార్థుల మధ్య ఐకమత్యం ఏర్పడుతుందని ఈ పండుగను చదువుకునే విద్యార్థులు మంచిగా రావాలని, తల్లిదండ్రుల పాడిపంటలు మంచిగా పండి సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ పండుగ నిర్వహించుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని డీజే సౌండ్స్ తో విద్యార్థుల నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కొయ్యడి శిరీష, డైరెక్టర్ కొయ్యడి సరళ, వైస్ ప్రిన్సిపల్ అజ్మీరా సూరయ్య, ఏవో లైన్ ప్రవీణ్, లెక్చరర్స్ పాలడుగుల సంతోష్, గుగులోతు హరి భూషణ్, నూనావత్ రమేష్ నాయక్, భూక్య వెంకన్న నాయక్, దొంతర బోయిన నగేష్, శాతరాసి కుమార్, జాటోతు సునీత వరంగంటి శ్వేత, వరంగంటి సందీప్, ధూపటి రేణుక, గుగులోతు రాజు నాయక్, సిహెచ్ విజయ్ కుమార్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన రాజయ్య

రఘునాథపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలంలోని శివాజీనగర్ బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు ఇండ్లే నరసింగం తల్లి రాధాబాయి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య రాధాబాయి భౌతికకాయం సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గవాని నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నానాజీ, మండల నాయకులు వంగ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్‌మెంబర్ శంభు లింగం, రాములు, కుమార్, ప్రవీణ్, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-ఎంపిడివో రవికుమార్**

నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త



నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ వయోజన విద్యా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి ఎంపిడివో పి రవికుమార్ అన్నారు. నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో మండలంలోని 29 గ్రామ పంచాయతీల ఉపాధ్యాయులకు, స్వయం సహాయక సంఘాల వివోఏ (విలేజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లకు) ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారిని అనురాధ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా హాజరై ఎంపిడివో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 15 సంవత్సరాలు పైబడిన పాఠశాల విద్యకు దూరంగా ఉన్న నిరక్షరాష్యులను, అక్షరాస్యులుగా చేయడం కోసం మండలంలోని వివోఏలు, ఉపాధ్యాయులు వాలంటరీ టీచర్లకి శిక్షణ ఇచ్చి ఉల్లాస్ ప్రోగ్రాం విజయవంతం చేసి మండలంలో గల నిరక్షరాష్యులను అక్షరాస్యులుగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య ఏపీఎం సుధాకర్, నల్లబెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత, ఉల్లాస్ ఆర్పీలు ఉడుత రాజేందర్, సిహెచ్ స్వరాజ్యం ,సి సి ఏ లు ఎం ఆర్ సి సిబ్బంది రాజేశ్వరి, విజయ్ కుమార్ ఆనందం, సిఆర్పీలు రవి ,రాంబాబు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వాడకాన్ని తగ్గించాలి

నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త



రైతులు మోతాదులో యూరియాను వాడాలని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత అన్నారు. శుక్రవారం నల్లబెల్లి రైతు వేదికలో ఫెర్టిలైజర్ సంబంధించి ప్రోగ్రెసివ్ రైతులతో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నానో యూరియా వాడకం , మొక్కజొన్నకి యూరియా తగు మోతాదులో వాడాలని సూచించారు. అలాగే యూరియా పంపిణీ గురించి రైతుల సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క గ్రామాన్ని సొసైటీకి ట్యాగ్ చేయడం, గ్రామాల వారిగా రైతులు సొసైటీకి యూరియా కోసం రావాలని తెలిపారు. అలాగే రైతులు యూరియా కోసం వచ్చే ముందు పంటల ఆరోగ్య దీపిక కార్డ్స్ తీసుకురావాలని కోరారు. తహసిల్దార్ నల్లబెల్లి, మండల వ్యవసాయ అధికారి, ఎస్సై నల్లబెల్లి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ కార్యక్రమం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం

నెక్కొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త



నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీల వివోలకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉల్లాస్ కార్యక్రమం పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మండల విద్యాధికారి రత్నమాల అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో వివోలు గ్రామ ప్రజల సహకారంతో 100 అక్షరాస్యతను సాధించే బాధ్యత మీపై ఉందని ఆయా గ్రామాల వివోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నెక్కొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు పాల్గొని మాట్లాడుతూ ప్రతిరోజు మీ మీ గ్రామాల్లో వాలంటరీ టీచర్స్ ను ఉత్తేజపరిచి 100 అక్షరాస్యులుగా మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుజన్ తేజ సందర్శించారు. అదేవిధంగా వయోజన విద్యపై ఇచ్చిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ నుండి అనిల్ గారు మాట్లాడుతూ గ్రామాల్లో వివిధ సంఘాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ప్రతాప్, రామ్మోహన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలింది ప్రభుత్వం ఆదుకోవాలి

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తన ఇల్లు పూర్తిగా నేలమట్టం అయ్యిందని, ఉండడానికి కనీసం నిలువ నీడ లేకుండా పోయిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన వితంతు మహిళా మొగులోజు శారద గురువారం నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డిని వేడుకుంది. గతంలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లీస్ట్‌లో నా పేరు తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని నిరుపేదలైన అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టిచ్చి కానుకగా ఇస్తుందని, ఇందిరమ్మ ఇల్లుకు నేను వందకు వంద శాతం అర్హురాలునని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నేలమట్టమైన తన ఇంటి స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లు ఎమ్మెల్యే దొంతి మంజూరు చేయాలని ఆమె కోరారు.

## అందుబాటులో రైతులకు సరిపడా యూరియా

బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :



మండలంలోని ఆయా గ్రామాల్లోని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయాధికారి విద్యాకర్ రెడ్డి సూచించారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ పీఏసీఎస్ కార్యాలయంలో 176బస్తాల యూరియా పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మరో 20 టన్నుల యూరియా రాత్రి వరకు వస్తుందని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశాల మేరకు జిల్లాలో యూరియా కొరత లేదన్నారు. రైతులు అవసరమున్న మేరకు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. అలాగే యూరియాకు బదులు నానో యూరియా మండలంలోని అన్నిషాపుల్లో అందుబాటులో ఉందన్నారు. బస్తా యూరియా ఎలాగో నానో యూరియా కూడ అదే స్థాయిలో పనిచేస్తుందన్నారు. ఎకరానికి 500ఎంఎల్ నానో యూరియా సరిపోతుందన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామరైతులు పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన యూత్

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



శివ చత్రపతి మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో పాకాల రోడ్డు గుంతలమయం అవడంతో వాహన దారులకు ఇబ్బంది కలగకుండా యూత్ సభ్యులు ఆ గుంతలను పూడ్చారు. ఇట్టి కార్యక్రమంలో కందికొండ శ్రీనివాస్, ఆలకుంట వినయ్, విజయ్, రాపోలు విజయ్, సంపంగి గణేష్, కందికొండ ప్రశాంత్, వల్లెపు వంశీ, రాపోలు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం వార్త

## ఏటీసీ ట్రేడ్స్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**-వరంగల్ ప్రాంతీయ ఉపనిర్వహణాధికారి సీతారాములు**

**-కాటారం ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశ ప్రచారం ప్రారంభం**

కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త



ప్రభుత్వ ఐటీఐ కాటారంలో ప్రవేశాలను పెంచే ఉద్దేశ్యంతో వరంగల్ ప్రాంతీయ ఉపనిర్వహణాధికారి బి.సీతారాములు, అలాగే పెద్దపల్లి, కాటారం, భూపాలపల్లి ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్‌లు ప్రవేశాల అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి, కాటారం ఐటీఐల సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ప్రచార బృందం బస్టాండ్ కూడలి, పిఏసిఎస్, సామాజిక సమావేశాలు వంటి ప్రధాన ప్రజా ప్రదేశాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఐటీఐ విద్య వల్ల కలిగే ప్రయోజనాలు, ఏటీసీలో కొత్తగా ప్రవేశపెట్టిన ట్రేడ్స్ ద్వారా లభించే అవకాశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వరంగల్ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.సీతారాములు, పెద్దపల్లి, భూపాలపల్లి, కాటారం ప్రిన్సిపాల్‌లు బుసిరెడ్డి వెంకటరెడ్డి, జుమ్లా నాయక్, గోలి తిరుపతి, పెద్దపల్లి ట్రైనింగ్ ఆఫీసర్ గైని శ్రీనివాస్, పెద్దపల్లి, కాటారం ఐటీఐ సిబ్బంది, ఇజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, చీర్ల తిరుపతి రెడ్డి, కొట్టె ప్రభాకర్, కొట్టె శ్రీహరి, కుంభం రమేష్ రెడ్డి, భూపెల్లి రాజు, బీరెల్లి మహేష్, అంతర్గాం రాజమౌళి తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉద్యోగికి ఘన సన్మానం

కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గంగారం పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్‌ను మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉత్తమ సేవలకు గాను కాటారం మండలం గంగారం పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్ ఎంపికై రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్‌ను అభినందిస్తూ మండల పరిషత్ కార్యలయంలో మండల అధికారులతో పాటు తోటి పంచాయతీ కార్యదర్శులు సన్మానింపజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, శేఖర్, నాగరాజు, శ్రీనివాస్, గంగాధర్, సాయికృష్ణ, శంకర్, క్రిష్ణవేణి, ఉమాదేవి, నవ్యశ్రీ, జ్యోత్స్న, ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ నాయకుల మాటలు అర్థరహితం

**-కాంగ్రెస్ నాయకులు బోడ నరేష్**

కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకుల మాటలు అర్థరహితమని, ఆ పార్టీ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు బోడ నరేష్ తెలిపారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ..మా నాయకుడు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గంలో చేసిన, చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు మతి భ్రమించి మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందని తెలిపారు. బిఆర్ఎస్ నియంత పాలనలో మంథని లో జరిగినవి రోడ్లపై హత్యలు, దళిత హత్యలు, గుండాయిజం, రౌడీయిజం అని ఈ విషయం దేశం, ప్రపంచానికి తెలుసునని అన్నారు. గులాబి నీచ దొర గడీల పాలన నుండి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిందన్నారు. ప్రజలు సంతోషంగా ఉన్నారు, సంతోషంగా లేని వారు ఎవరైనా ఉన్నారంటే అది గులాబి నాయకులేనని అన్నారు. గులాబి పాలనలోలాగా అమలు కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాలేదన్నారు. గులాబి 10 సంవత్సరాల పాలన నచ్చకనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించారన్నారు. గులాబి 10 సంవత్సరాల గడీల పాలనలో ఇచ్చిన హామీలు చేయడం చేతకాలేదా..? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక చేస్తున్న అభివృద్ధి, ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక పిచ్చి ఆరోపణలు చేస్తుంటే మీ అవివేకాన్ని చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. మంథని నియోజకవర్గంలో ప్రజలు మీరు చేసిన అరాచకాలకు, నడి రోడ్లపై హత్యలకు, దళిత హత్యలకు, మీ నీచమైన పాలనకు సమాధానం చెప్పిన మీ బుద్ధి మారట్లేదన్నారు. రాబోయే 20 ఏండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రజల ఆశీస్సులతో అధికారంలో ఉంటుందని తెలిపారు.

## విద్యా ప్రమాణాలను మెరుగు పరచడంలో టిఎల్ఎం పాత్ర కీలకం

**-ఏఎంసీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య**

కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త



విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో టిఎల్ఎం పాత్ర కీలకమని ఏఎంసీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య అన్నారు. గురువారం కాటారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టిఎల్ఎం మేళా ఎంతో ఉత్సాహభరితంగా, విజయవంతంగా సాగింది. ఈమేళాలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని, తమ సృజనాత్మకతను, బోధనా సామర్థ్యాలను ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య హాజరై టిఎల్ఎం(టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) వనరుల ప్రాముఖ్యతను వివరించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇలాంటి మేళాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మండల విద్యాధికారి ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల ప్రదర్శనలను అభినందిస్తూ, వారి శ్రమ, సృజనాత్మకతపై ప్రశంసలు కురిపించారు. న్యాయనిర్ణేతలుగా మధు, శ్రీకాంత్, రఘునందన్ బాధ్యత వహించి, అనేక వినూత్న ప్రదర్శనలకు న్యాయమైన మూల్యంకాన్ని అభినందించారు. రిసోర్స్ ఫర్సన్స్(ఆర్‌పిలు) నరివేద్ది సత్యనారాయణ, సురేష్, మోహన్, పరమేష్, వేణుగోపాల్ పాఠశాలల టీచర్లకు సాంకేతిక మార్గదర్శకంగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు(పిఎస్ హెచ్ఎంలు) రమేష్, భగవాన్ రెడ్డి కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్య పాత్ర పోషించారు. ఈమేళా ద్వారా ఉపాధ్యాయులకు బోధనా ప్రక్రియను మరింత ఆసక్తికర్మఆ, ఉపయోగకరంగా తీర్చిదిద్దే అవగాహన కలిగింది. విద్యార్థులలో ఆసక్తి పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అందరూ అభిప్రాయపడ్డారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

మహముత్తారం, ఆగస్టు 21, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు మహముత్తారం మండలం నర్సింగాపూర్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హట్కర్ త్రైత్రి బాయ్, పెరుమాండ్ల సమ్మయ్య, పర్వ దుర్గమ్మ దినకర్మలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి పాల్గొని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పరామర్శలో గ్రామశాఖ అధ్యక్షులు ఖయ్యూం, గ్రామ మహిళా అధ్యక్షురాలు కొర్రల సమ్మక్క, మాజీ ఉపసర్పంచ్ గుడికందుల రాజయ్య, మాజీ వార్డు మెంబర్ సంధి సుధాకర్, ఎన్నం నరేష్, యూత్ నాయకులు కాల్నేని దేవేందర్, ఖండేలా, ప్రశాంత్ పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి

**-యూరియాను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవు**

**-ఏఓ శ్రీజ, కొయ్యూర్ ఎస్సై-2 రాజన్**

**-తాడిచర్ల పిఏసిఎస్‌లో ఆకస్మిక తనిఖీలు**

మల్హర్‌రావు, ఆగస్టు 21, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంను వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. యూరియా సరఫరాపై ఆరా తీసిన అధికారులు స్టాక్ రిజిస్టర్ నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని ఆదేశించారు. యూరియా అక్రమ రవాణా జరుగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని యూరియాను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఎరువుల కోసం వచ్చిన రైతుల యొక్క ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ బుక్కు పరిశీలించి రైతులకు ఎరువులు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీజ, కొయ్యూరు ఎస్సై 2 రాజన్, ఏఈఓ పృథ్విరాజ్, పిఏసిఎస్ అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా అన్నపూర్ణ సేవా సమితి ట్రస్ట్

**-65మందికి నిత్యావసరాల అందజేత**

కాళేశ్వరం, ఆగస్టు 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం చంద్రుపల్లి, నాగపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు ఖమ్మం జిల్లాకు చెందిన అన్నపూర్ణ సేవాసమితి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ట్రస్ట్ ఛైర్‌పర్సన్ బాణాల లత 65 మందికి బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఇంత గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అన్నపూర్ణ ట్రస్ట్ ఛైర్ పర్సన్‌కు వారి బృందానికి బల్లి సురేందర్, కొండగొర్ల సంతోష్, చంద్రుపల్లి, నాగపల్లి గ్రామ ప్రజల తరుపునుండి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో అన్నపూర్ణ సేవ సమితి ట్రస్ట్ సభ్యులు జి.హరీష్ కుమార్, వి.ధనలక్ష్మి కృ, బి.ఉమా, ఎ.రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవాలు తెలిసినా బిఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం

చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

యూరియా కొరత విషయంలో వాస్తవాలు తెలిసినప్పటికి ప్రతిపక్ష బిఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేయడం తగదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవలే యూరియా కోసం బిఆర్ఎస్ నాయకులు చేసిన ధర్నాల పట్ల వారు ఘాటుగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నిర్లక్ష్యం మూలంగానే యూరియా కొరత ఏర్పడిందన్నారు. ఇప్పటికే దీనిపై నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కలెక్టర్‌తో కలిసి సమిక్షా సమావేశం నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షపాతిగానే ఉంటుందన్నారు. రైతులకు



యూరియా కొరత ఉందంటూ పుకార్లు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్‌మీడియాలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇలాంటి దిగజారుడు మాటలు చెప్పడం మంచిది కాదన్నారు. కేంద్రంలోని బిజెపి నేతలు సైతం దీనిపై స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఏదేమైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిళి వెంకటరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు, మల్లారెడ్డి, మోహన్‌నాయక్, మహబూబ్‌సింగ్‌రాథోడ్, మార్కెట్ డైరెక్టర్ కొరె కుమారస్వామి, మాదారపు భాస్కర్, మహేందర్, గోవిందునాయక్, కుండెకుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నవభారత్ సాక్షరతాపై శిక్షణ కార్యక్రమం

చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త




చెన్నారావుపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నవభారత్ సాక్షరతాపై సీనియర్ ఉపాధ్యాయులకు, వీవోఏలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో బైరి సరళ మాట్లాడుతూ పాఠశాల విద్య అవకాశం పొందని 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఓపెన్ స్కూల్ సొసైటి ద్వారా చదువు మానేసిన వారిని చేర్పించాలన్నారు. గ్రామ స్థాయి నుండి దీనిపై అవగాహన ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీఆర్‌డీఏ ప్రాజెక్టు మేనేజర్ ఎం.అనిల్, మానిటరింగ్ అధికారి సుజన్‌తేజా, రిసోర్స్ పర్సన్‌లు సత్యనారాయణ, కొమురయ్యతో పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలింపులో ఇబ్బందులు పెట్టకూడదు

బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి కూపన్ ఉంటేనే ఇసుక తరలించాలని పోచన్నపేట గ్రామస్తులు వెల్లడించారు. జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద తహసిల్దార్ రామానుజాచారీ, ఎస్సై హమీద్, ఎంపీడీవో మల్లికార్జున్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వంశీకృష్ణ, మునావర్లు వెల్లి గ్రామ ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లపేర ఇసుక పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల కూపన్ ఇచ్చిన వారికి తామే ఇసుక పోస్తామని వెల్లడించారు. ఇసుక కూపన్‌దారులు పంచాయతీ కార్యదర్శి అనుమతి మేరకు ఇసుక తరలించాలన్నారు. ఆక్రమంగా పోచన్నపేట వాగు నుంచి తట్టెడు ఇసుక అక్రమంగా తరలించనివ్వమన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామానుజాచారీ, ఎస్సై హమీద్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక తరలింపులో ఇబ్బందులు పెట్టకూడదన్నారు. ఆక్రమంగా ఇసుక తరలిపోకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ లబ్దిదారులకు పోచన్నపేట గ్రామస్తులు సహకారం అందించాలని సూచించారు. ఇసుక కూపన్లు ఉన్నవారికి ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా ఇసుక తరలింపు చేపట్టనివ్వాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్, గ్రామస్తులు గూడ సిద్దారెడ్డి, కాంసాని మహేందర్రెడ్డి, కిష్టయ్య, ఫిరోజ్, సద్ది సోమిరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో లబ్ధిదారులకు గురువారం రేషన్ కార్డులు పంపిణి చేశారు. ఇటీవలే గ్రామంలో 60 కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు మంజూరి చేసింది. ఈ మేరకు స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకే కట్టుబడి ఉంటుందన్నారు. గత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇండ్లు, రేషన్ కార్డులు నోచుకోలేదన్నారు. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికి సంక్షేమ అభివృద్ధి పథకాలు అందిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి చేరాలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్న, భూక్య సురేష్, లావుడ్య వెంకన్న, బాదావత్ పెద్దవీరు, ముత్యం భద్రయ్య, తేజావత్ శివ, షేక్ కయాజ్, ఒంటరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జయముఖిలో ఘనంగా ఓరియంటేషన్ డే

చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్స్‌లో నూతనంగా బిటెక్‌లో చేరిన విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య అనేది భవిష్యత్తు నిర్మాణానికి ముడిసరుకు, కేవలం గ్రేడ్‌లకే కాకుండా నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థులు తమ లక్ష్యాలను నిర్ధేశించుకొని క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. పలు అంశాలపై ఫ్యాకల్టీ పరిచయాలు, అకడెమిక్ నియమాలు, ప్లేస్‌మెంట్ అవకాశాలపై వివరణలు క్లుప్తంగా నూతన విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల పరిపాలన సభ్యులు, అధ్యాపకులు నూతన విద్యార్థులతో కూడిన ఈ కార్యక్రమం జ్ఞాపకంగా నిలిచిందన్నారు. ఈ వర్క్‌షాప్ వాణిజ్య, సాంకేతిక, ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ప్రేరణకు విద్యార్థులుకు అత్యధిక భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను అందించే వేదికగా మారిందని కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జయముఖి కళాశాల జాయింట్ సెక్రటరి టీవీఆర్ఎన్ రెడ్డి, ట్రెజరర్ శంకర్‌రెడ్డి, ఓఎస్‌డీ చంద్రశేఖర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.వీ.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనుల జాతరను వియవంతం చేయండి

## ఎంపీడీఓ చౌడారపు గంగాదర్

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలం లో ని ఆయా గ్రామాల్లో నిర్వహించే ఉపాధి పనుల జాతరను విజయవంతం చేయాలని ఎంపీడీఓ చౌడారపు గంగాధర్, అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఆయా మండల పరిషత్ కార్యలయాల్లో ఉపాధి పనుల జాతర, వివిధ అంశాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించే ఉపాధి పనుల జాతరలో ఉపాధి హామీ ద్వారా చేపట్టే సీసీరోడ్లు నిర్మాణాలు, జీపీ భవనాలు, అంగన్వాడి సెంటర్ల నిర్మాణాలు, వ్యక్తిగత లబ్దిదారులకు ఉపయోగపడే బర్ల షెడ్లు, గొర్ల షెడ్ల నిర్మాణాలు, కంపోస్ట్ ఫిట్లు, అజోల్లా పెంపకం, చిన్న ఫాల్జిఫారాలు నిర్మాణం, మొదలగు పనులు చేపట్టడడం జరుగుతందన్నారు. ఆయా గ్రామాల్లో ఈ పనులను గుర్తించడం, మంజూరి అయిన వాటికి ముగులు పోయడం, ఉపాధిహామీ పనుల్లో ఎక్కువ రోజులు పనులు చేసిన వారిని, మల్లిపర్సస్ వర్కర్స్ ను గుర్తించి సన్మానించడం జరుగుందని పేర్కొన్నారు. అలాగే ఉపాధి హామి పనుల నిర్వహణ, పీఎంవై నమోదు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులు తదితరు అంశాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశాల్లో ఏపీఓలు, ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు, టీఏలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్వక్షంతోనే యూరియా కొరత


చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే తెలంగాణలో యూరియా కొరత ఏర్పడిందని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. యూరియా కోసం చెన్నారావుపేటలోని సహకార సంఘం గోదాం వద్ద రైతులు భారీ క్యూలైన్లో ఉన్నారు. అక్కడికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారం మార్పు అని కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే రైతులకు చేసిందేమిలేదన్నారు. వర్షాకాలం రాకముందే ముందస్తు ప్రణాళిక చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారన్నారు. కేంద్రం, రాష్ట్రం దోబూచులాటలో రైతులు నష్టపోతున్నారన్నారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ది లేదన్నారు. యూరియా కొరత లేదంటూ కలెక్టర్ చేసిన వాఖ్యలను తాము ఖండిస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ఏ రోజు ఎరువుల కొరత రాలేదన్నారు. అలాంటిది రెండేళ్ల కాంగ్రెస్ పాలన అగమ్య గోచరంగా ఉందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. చెప్పే మాటలకు చేసే పనులకు పొంత లేదన్నారు. దీనిపై రైతన్నలు తిరగబడే రోజులు రాబోతున్నాయన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా సరఫరా చేయాలన్నారు. లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బాల్నె వెంకన్న, మాజీ జడ్పిటిసి పత్తినాయక్, మాజీ ఎంపిపి జక్క అశోక్, సొసైటి చైర్మన్ మురహరి రవితో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీమ్ రెడ్డి గూడెం పంచాయతీ ని తనిఖీ చేసిన డీఎల్పీవో

సారంగాపూర్ ప్రభాత :



మండలం లో ని భీమ్ రెడ్డి గూడెం పంచాయతీ కార్యాలయాన్ని గురువారం డిఎల్పీవో వాసవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాన్ని సంబంధించిన క్యాష్ బుక్ రిజిస్టర్ లను పరిశీలించారు. డిఎల్పివో వాసవి మాట్లాడుతూ గూడెం లో ఎప్పటికప్పుడు పారిశుద్ధం పనులు చేపట్టాలన్నారు. అధికారులతో రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. మురుగు కాలవలు, పారిశుద్ధము పరిశుభ్రత పాటించాలి, కాష్ బుక్స్, పన్ను వసూళ్ల రికార్డ్స్, త్రాగు నీరు, గురించి వివరాలు అడిగి తెల్సుకొని రికార్డ్స్ పరిశీలించారు, వారి వెంట ఇంచార్జ్ ఎంపీవో సురేష్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి జల, సిబ్బంది ఉన్నారు.

## ముమ్మరంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

*ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 21:*



స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు, ఈనెల 21 నుండి 27 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పలు వీధుల్లోని పిచ్చి మొక్కలను, చెట్లను తొలగించేశారు .డ్రైనేజీల్లో పేరు కొనిపోయిన చెత్తను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు. శానిటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు

## వైభవంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

**చిట్యాల రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో ముత్యాలమ్మ తల్లి బోనాల



పండుగను గురువారం భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గ్రామ మహిళలు అందంగా అలంకరించిన బోనం కుండలను సంప్రదాయ వస్త్ర ధారణతో నెత్తిన ఎత్తుకుని పూనకాలు ఊగుతూ, ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆడపడుచులు ప్రదక్షిణలు చేసి, కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి పూజలు చేసి, బోనం, నైవేద్యం సమర్పించారు. పలువురు పడి బియ్యం పోసి, చీరె-సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల తో నిండి పోయింది. గ్రామ పెద్దలు, మహిళలు,పాల్గొన్నారు.

## బోనమెత్తిన చిట్యాల,
## ఘనంగా బోనాల పండుగ

*చిట్యాల, ఆగస్టు 21, ప్రభాతవార్త*

శ్రావణ మాసం బోనాల పండుగ ఉత్సవాలను చిట్యాల మున్సి పాలిటీలో



ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి బోనాల పండుగ వాతావరణం పట్టణంలో నెలకొన్నది. మహిళలు వాడ వాడలా బోనమెత్తి అమ్మవార్లకు సమర్పించారు. డప్పు చప్పులతో యువకుల కేరింతలతో బోనాల పండుగను ఘనంగా నిర్వహించు కున్నారు.

## పోలీస్ బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

**కట్టంగూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యం లో గురువారం యూరియా ను పోలీస్ బందోబస్తు మధ్య పంపిణీ చేశారు. యూరియా కొరత నేపథ్యం లో తక్కువగా సరఫరా వస్తుండటంతో స్థానిక సింగిల్ విండో కార్యాలయం నుండి యూరియా పంపిణీలో భాగంగా మండల స్పెషల్ ఆఫీసర్ (జిఎం ఇండస్ట్రీస్) సతీష్, స్థానిక ఎస్సై రవీందర్, మండల వ్యవసాయాధికారి వై.గిరి ప్రసాద్, పిఏసిఎస్ కార్యదర్శి బండ మల్లారెడ్డి, పిఏసిఎస్ సిబ్బంది, వ్యవసాయశాఖ సిబ్బంది, కలిసి నిర్ణయిత మోతాదులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియాను అందజేశారు.

## మల్లంపల్లి జాతీయ రహదారిపై
## బ్రిడ్జి నిర్మాణం పూర్తి

పూర్తయిన పనులను పర్యవేకించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

మంత్రి సీతక్క చొరవతో పనులు పూర్తి చేసిన అధికారులు

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్



**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** హనుమకొండ నుంచి ములుగు వచ్చే 163 జాతీయ రహదారి మల్లంపల్లి ఎస్సారెస్పీ కెనాల్ పై ఉన్న బ్రిడ్జి కూలడంతో మంత్రి సీతక్క చొరవతో అధికార యంత్రాంగం సుమారు నెల రోజుల్లో బ్రిడ్జి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. జాతీయ రహదారిపై ఉన్న మల్లంపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులను కాంట్రాక్టర్ చేపడుతున్న నేపథ్యంలో పాత బ్రిడ్జి కూలిపోవడంతో ప్రజలకు రవాణా సౌకర్యం అగమ్య గోచరంగా మారింది. దీనితో మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లు స్పందించి ప్రజలకు సౌకర్యవంతం చేయాలని ఉద్దేశంతో పనులను వేగవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్పందించిన అధికారులు కెనాల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం పూర్తయిన బ్రిడ్జి పైనుండి అన్ని రకాల వాహనాలు వెళ్లేందుకు అనుమతినిచ్చారు. ఈ సందర్భంగా బ్రిడ్జిపై నిర్మాణం చేసిన బీటీ రోడ్డు పనులను, బ్రిడ్జి నిర్మాణాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి సీతక్క చెరువుతో బ్రిడ్జి నిర్మాణం వేగవంతంగా జరిగిందని తెలిపారు. హనుమకొండ నుంచి వచ్చే వాహన పోదకులు బ్రిడ్జి రోడ్డు పైనుండి అన్ని రకాల వాహనాలు వెళ్ళవచ్చు అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట మాజీ ఎంపీటీసీ తిరుపతిరెడ్డి ఉన్నారు.

## మేడారానికి ఓ వరం నిధుల పంట

కాంగ్రెసుపార్టీ నాయకులు సర్వత్ర హర్షం,,

ఇద్దరు మంత్రుల కృషి ఎంతో గొప్పది,,

సి, ఎం ,డిప్యూటి సి ఎం లకు భక్తులు రుణపడి ఉంటారు.

మేడారంలో కాంగ్రెసు మండల కమిటి విలేకర్ల సమావేశం

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 21)** మేడారానికి ఓ వరం అని నిధుల





పంటవలె ఉందని కాంగ్రెసు నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం మేడారం విలేకర్లతో మాట్లాడారు. గతంలోని కంటె ఈసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు బారీగానే ప్రభుత్వం నిదులను ముందుగానే విడుధల చేయడం ఎంతోగొప్పవిషయమన్నారు మండలపార్టీ అధ్యక్షుడు బొల్లుదేవేందర్ ముదిరాజ్,ఉపాధ్యక్షుడు ఇర్పనాగేశ్వరరావు లు మాట్లాడుతు కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలపక్షాన నిలుస్తుందన టానికి మేడారం జాతరకు నిదుల విడుబలె నిదర్శనమన్నారు. సి ఎం,,డిప్యూటి సి ,ఎం లకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఇద్దరు మంత్రులు దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ, శిశుసంక్షేమ, పంచాయితీరాజ్ శాఖల మంత్రి సీతక్క లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైన కాంగ్రెసు ప్రభుత్వం పనితీరు ప్రజలు మెచ్చినపాలనగ నిలిచిందన్నారు. గతంలో కంటె వచ్చేజాతరకు ర150 కోట్లను మంజూరిచేసి విడుదల చేయడం హర్సించతున్నా మన్నారు. ఇంకాపెరిగే అవకాశం కూడ ఉండవచ్చిని కాంగ్రెసు నాయకులు ఆశాభావం వ్యక్తంచేశారు. వచ్చేమహజాతర అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ఇప్పటికె అంతాసిద్ధం చేస్తున్నారని తెలిపారు. మాజీసర్పంచ ఇర్పసునిల్ దొర, పీలీలవెంకన్న, పులిసంపత్ గౌడ్, బత్తినిరాజు, రంగసబోయినజగన్, యానావసిద్దారెడ్డి, పాకసాంబయ్య, పాకరాజెందర్ తదితరులు

# ములుగు వార్త

## అడిషనల్ కలెక్టర్ కు పుట్టినరోజు
## శుభాకాంక్షలు తెలిపిన బాదం ప్రవీణ్

*ములుగు, ఆగస్టు 21 ప్రభాతవార్త :*



ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ ని గురువారం ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు మహేందర్ జీ కి పుష్ప గుచ్చము అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహేందర్ జీ ని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ రామ్ పతి మరియు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, గోపు వాసుదేవ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## కుల గణన సర్వే డబ్బులకు నోచుకోని
## ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ లు

ఏడాది కాలం కావస్తున్న వైనం

పట్టించుకుని జిల్లా అధికార యంత్రాంగం వెంటనే డబ్బులు

చెల్లించాలని డిమాండ్

**ములుగు ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల గణన సర్వే డబ్బులకు యెన్యుమరేటర్లు ఇంత వరకు నోచుకోలేదు. సర్వే చేసి ఏడాది కాలం కావస్తున్న డబ్బులు చెల్లించడం లో జిల్లా అధికార యంత్రం పట్టించు కోవడంలేదని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అలాగే




సర్వే చేసిన కుటుంబాల వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్లు ఏర్పాటు చేసి డేటా ఎంట్రీ ఆపరేటర్ల సహాయంతో నమోదు చేశారు. వారికి కూడా ఒక్కొక్క ఫామ్ కు 30 రూపాయలు చొప్పున ఇస్తామని పేర్కొని ఇంతవరకు డబ్బులు చెల్లించలేదు. సర్వే డబ్బులు చెల్లించడంలో అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు. ములుగు జిల్లాలో వివిధ మండలాల నుండి ఎన్యుమరేటర్లు వందల సంఖ్యలో అహర్నిశలు కష్టపడి డ్యూటీ సమయం కాక ఉదయం, సాయంత్రం, అలాగే సెలవు దినాల్లో ఇంటింటా సర్వే నిర్వహించారు. సర్వే సమయంలో వేగవంతంగా సర్వే చేస్తే వెంటనే డబ్బులు చెల్లిస్తామని ఆయన మండలాల ఎంపీడీవోలు పేర్కొనగా ఎన్యుమరేటర్లు త్వరగా సర్వే పూర్తి చేశారు. ఎన్యుమరేటర్లు అకౌంట్లో వివరాలు తీసుకున్న అధికారులు డబ్బులు ఈ కుబేర ద్వారా జిల్లా కలెక్టర్ చెల్లిస్తారని తెలుపగా ఇంతవరకు రాకపోవడంతో నానా అవస్థ పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఎన్యుమరేటర్ల డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయా మండలాల ఎన్యుమరేటర్లు కోరుతున్నారు.

## స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి విదేశీ వస్తువులను త్యజించాలి

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :*

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని విదేశీ వస్తువులను త్యజించాలని నినదిస్తూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రామగిరి నుండి గడియారం సెంటర్ వరకు సుమారు 600 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని అమెరికా, చైనా, టర్కీ మొదలైన విదేశీ వస్తువులను వాడకూడదని, వీలైనంత ఎక్కువగా మన దేశ ఉత్పత్తులనే వాడి, దేశ జీడీపీని పెంచి, ఇక్కడి పరిశ్రమలకు దన్నుగా నిలవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జిల్లా కన్వీనర్ వినోద్ హిందుస్తానీ మాట్లాడుతూభారత్ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. అమెజాన్, వాల్మార్ట్ (ఫ్లిప్కార్ట్) వంటి పాశ్చాత్య ఈకామర్స్ దిగ్గజాలు 21వ శతాబ్దపు ఈస్ట్ ఇండియా కంపెనీలుగా మారాయనీ, ఇవి చిన్న వ్యాపారులను కిందికి నెడుతూ, విధానాలను తమకు అనుకూలంగా మలుచు




కుంటున్నాయనీ వీటి నుండి మన ఉత్పత్తులను కాపాడాలని కోరారు. ప్రతి భారతీయుడు 'స్వదేశీ సురక్షా ఔర్ స్వావలంబన్ అభియాన్' లో భాగమై, స్వదేశీ ఆచరణతో భారతాన్ని మళ్లీ మహోన్నత దేశంగా తీర్చిదిద్దే కర్తవ్యాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పొట్టిపాక నాగరాజు, ఆవుల సంపత్, అమల, లక్ష్మీ, శ్రీదేవి, మోనేశ్వర్ చారి, మణికుమార్,హరీష్, బన్నీ, జయంత్,రుత్విక్, లక్ష్మీనివాస్, శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై ఎంజియూ అధ్యాపకులకు శిక్షణ

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21:** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం అధ్యాపకుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇన్ఫ్లిబ్ నెట్ సంస్థ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టం పై అధ్యాపకులకు శిక్షణ అందించారు. ఇన్ఫ్లిబ్ నెట్ సంస్థ ప్రతినిధి అర్షద్ ఖాన్ సారథ్యంలో మూక్స్ ఆన్లైన్ కోర్సుల ను రూపొం దించుట, ముఖ్యమైన విద్యా సంబంధిత విషయాలను విద్యార్థులకు సదా అందుబాటులో ఉంచే విధానాలు, పరిశోధనలు మరియు వాటి ప్రచురణాలు వంటి అంశాలపై ఆన్లైన్ ద్వారా ప్రసంగించారు. ఇన్ఫ్లిబ్ నెట్లో విశ్వవ్యాప్తంగా జరిగే అధునాతన పరిశోధనల అందుబాటులోకి రావడం ద్వారా అధ్యాపకులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థు లకు బోధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఐక్యఏ సి డైరెక్టర్ డా మిర్యాల రమేష్, డా శ్వేత, డా శ్రీలక్ష్మి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డా.మచ్చేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలో రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలి

**డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :** ప్రభుత్వ డైట్, బిఈడి కళాశాలలో రెగ్యులర్ పోస్టులను భర్తీ చేయాలనీ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యం లో నల్గొండ ప్రభుత్వ డైట్, ప్రభుత్వ బిఈడి కళాశాలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బావి భారత పౌరులను తయారు చేసే ఉపాధ్యాయుల క్లాసుల నిర్వహణకు రెగ్యులర్ టీచర్స్ లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతుందన్నారు. సరైన టీచర్ ట్రైనింగ్ లేకపోతే భవిష్యత్తు పిల్లలకు సరియైన పాఠాలు అందించలేరన్నారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా డైట్, బీఈడీ కళాశాలలో రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించాలన్నారు. ప్రభుత్వ డైట్ కళాశాలలో 35, అంత బిఈడి కళాశాలలో 34 ఖాళీ పోస్టులు ఉన్నాయనీ, రాష్ట్రంలో ఉన్న మూడు ప్రభుత్వ బీఈడీ కళాశాలలో ఇదే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే వెంటనే పూర్తిస్థాయి రెగ్యులర్ పోస్టులతో భర్తీ చేయాలన్నారు. లేనియెడల డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తీక్, గుండాల నరేష్ పట్టణ నాయకులు హనుమంతు, రాము, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయస్థాయిలో రాణించాలి

**రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21 :** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జాతీయ స్థాయిలో రాణించాలని ఎం జి యు ఖ్యాతినీ చాటాలని రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి సూచించారు. నల్లగొండలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీలో వెస్ట్ జోన్ ప్రి రిపబ్లిక్ పరేడ్ 2025 కోసం ఎంజియూ పరిధిలోని ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికను గురువారం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఎస్ రీజినల్ యూత్ ఆఫీసర్ సైదా నాయక్ పాల్గొని వాలంటీర్లకు రన్నింగ్ పరేడ్ పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన వాలంటీర్ల జాబితాను త్వరలో ప్రకటిస్తామన్నారు ఎంపికైన వాలంటీర్లు గుజరాత్ లో జరిగే పి ఆర్ డి కి పంపిస్తామని వాలంటీర్లు కళాశాల బోనఫైడ్ సర్టిఫికెట్ ఐడి కార్డు స్పెషల్ క్యాంపు సర్టిఫికెట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఎంజియూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపుల మద్దిలేటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్ ఎన్ఎస్ఎస్ అధికారి నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వీరస్వామి, సుధాకర్, ఆనంద్, శ్రీనివాస్, కాంతయ్య, దయానంద్ శ్యామల, మేనేశ్వరి, పావని, శృతి మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డ్యూడెనల్ పర్ఫోరేషన్ రోగికి యశోద అరుదైన శస్త్ర చికిత్స

*నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 21:*

అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ద్వారా డ్యూడెనల్ పర్ఫోరేషన్ రోగి ప్రాణాలను మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్య బృందం కాపాడిందని సర్జికల్ గ్యాస్ట్రి ఎంటిరాలజీ వైద్య నిపుణులు డా. వెంకటేష్ శ్రీపతి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నల్లగొండ పట్టణానికి చెందిన చెందిన బుర్రా రంజిత్ అనే రోగి మూడు రోజులుగా కడుపు ఉబ్బరం, జ్వరం, విరేచనాలతో బాధపడుతూ, ఇతర స్థానిక ఆసుపత్రుల్లో ఆక్యూట్ గ్యాస్ట్రోఎంటరైటిస్, పైలోనెఫ్రైటిస్, పారాలిటిక్ ఐలియస్ అను మానాలతో చికిత్స పొందాడని పేర్కొన్నారు. శ్వాసలో ఇబ్బంది పెరగడంతో, అతన్ని హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారని తెలిపారు.డ్యూడెనల్ పర్ఫోరేషన్ డ్యూడెనమ్ గోడలో కడుపు తరువాత ఉండే చిన్న ప్రేగు మొదటి భాగంలో రంధ్రం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది. దీని వల్ల ప్రేగులోని పదార్థం కడుపు లోపలి భాగంలోకి లీకై తీవ్రమైన ఇన్ఫెక్షన్ (పెరిటోనిటిస్) వస్తుందన్నారు. చాలా సందర్భాల్లో




డ్యూడెనల్ పర్ఫొరేషన్ ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో వస్తుందని ఎక్స్ రే లేదా సీటీ స్కాన్లో కడుపులో గ్యాస్ కనిపించడం ద్వారా సులభంగా గుర్తించామన్నారు.అద్భుతమైన వైద్య పరిజ్ఞానం, శస్త్రచికిత్సా నైపుణ్యంతో, హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం ఒక అరుదైన దాగి ఉన్న డ్యూడెనల్ పర్ఫొరేషన్ కేసును విజయవంతంగా గుర్తించి, 22 సంవత్సరాల యువ రోగి ప్రాణాలను కాపాడమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర, వాసు కిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతుల తిప్పలు



**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 21:** యూరియా కోసం రైతన్నలు సాగు పనులు మానుకొని పడి గాపులు కాసిన యూరియా దొరకటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురు వారం కొత్తపల్లి పిఏసిఎస్ గోదాం కు 20 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్న విషయం తెలుసుకున్న రైతులు పరిసర గ్రామాల నుంచి భారీగా తరలొచ్చారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఒక్కో పాస్ బుక్ కు మూడు బస్తాలు మాత్రమే ఇస్తున్నారని పనులు మానుకొని గంటల తరబడి క్యూ లైన్ లో ఉన్నా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా యూరియా సరఫరా చేయాలని ప్రస్తుతం యూరియా వెయ్యకపోతే పంట చేతికి రాదని.. రైతులు ఇక్కడికి వస్తే అధికారులు మాత్రం అరకొరగా అందిస్తూ బడా రైతులకు నేరుగా తరలిస్తున్నారని ఆరోపించారు.

## గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి

**ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి**

**గుడిపల్లి ఎస్సై డి. నరసింహులు**



**పెద్ద అడిశర్లపల్లి 21 ఆగస్టు ప్రభాతవార్త:** వినాయక చవితి సందర్భంగా ఉమ్మడి పిఏపల్లి మండలంలోని 31 గ్రామపంచాయతీ లోని గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని గుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.వినాయక చవితి సందర్భంగా విగ్రహాలు పెట్టేవారు పోలీస్ స్టేషన్లో ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. మండపాల వద్ద డీజేలు పెట్టకూడదని సూచించారు. రాత్రి వేళల్లో గుంపులుగా ఉండి ప్రజలను ఇబ్బందులకు గురిచేయొదన్నారు. విద్యుత్ వైర్ల కింద మండపాలు, విగ్రహాలు పెట్టకూడదన్నారు. విద్యుత్, అగ్నిమాపక శాఖల అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు.పండగను భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్ కు దయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 21:** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని ఆర్డీవో అశోక్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు అన్నారు.నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అశోక్ రెడ్డి, డిపిఆర్ఓ వెంకటేశ్వర్లు కార్యాలయ ఆవరణలో పలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమం చేపట్టిందని వారు పేర్కొన్నారు. శాలిగారారం తహసిల్దార్ జమీరుద్దీన్, తెలంగాణ లెక్చరర్స్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పెరిక మధు, సీసీ సతీష్, లక్ష్మణ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.



## గుండా రాజేష్ కుమార్ కి ఓయూ పిహెచ్ డి ప్రధానం

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 21 :*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండలో గ్రంథ పాలకునిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుండా రాజేశ్వర్ కుమార్ కి ఉస్మానియా యూనివర్సిటీలో పీ హెచ్ డి ప్రధానం చేశారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మరియు వైస్ ఛాన్సలర్ కుమార్ ములుగరమ్ చేతుల మీదుగా పీ హెచ్ డి డిగ్రీ అందుకున్నారు. డాక్టర్ రాజేశ్వర్ ఉస్మానియా యూనివర్సిటీలోని లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో " మేనేజ్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ రిసోర్సెస్ వీస్ ఆ వీస్ ఎన్లిస్ట్ విత్ స్పెషల్



రిఫరెన్స్ టు అకాడమిక్ లైబ్రరీస్ ఇన్ తెలంగాణ ఎ స్టడీ" అనే అంశంపై సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ సైన్స్ ప్రొఫెసర్ మురళీకృష్ణ పర్యవేక్షణలో తన పరిశోధనను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస రావు, ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీధర్, యాకుబ్, జ్యోతిర్మయి, సాంబ శివయ్య, రాజకుమార్ అధ్యాపక మరియు అధ్యాప కేతర సిబ్బంది అతన్ని అభినందించారు.

## తెలంగాణ ప్రో కబడ్డీ ఛాంపియన్ షిప్ కు సిద్ధమవుతున్న కాకతీయ నైట్స్ జట్టు

*ప్రభాతవార్త సుబేదారి*



:యువ తెలంగాణ ప్రో కబడ్డీ చాంపియన్ షిప్ 2025 క్యాంపు బుధవారం హనుమకొండ జవహర్లాల్ నెహ్రు స్టేడియంలో రాష్ట్ర జిల్లా స్థాయి కబడ్డీ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ అజీజ్ ఖాన్ గారు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో 8జట్టు తలపడుతున్నట్లు వెల్లడించారు. 8జట్లులో ఒక జట్టు కాకతీయ నైట్స్ టీమ్ ను క్యాంప్ హనుమకొండ జిల్లా ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 26వ తేదీ వరకు క్యాంప్ కొనసాగుతుంది. ఈ జట్టు చీఫ్ కోచ్ గా ఇండియా రైల్వే కోచ్ గట్టయ్య యాదవ్ వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారీ గూగులోతు అశోక్ కుమార్, రాష్ట్ర కబడి అసోసియేషన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్లా ఖాన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ ఆకుల సారంగపాణి, కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ సోదా రామక్రిష్ణ, రాంరెడ్డి, బిన్నీ లక్ష్మణ్ సృజన్ కాంత్, అక్రమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లాలో ప్రీప్రైమరీ విద్య బలోపేతం డి ఈ ఓ వాసంతి

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 21*

:తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు, సమగ్ర శిక్షా పథకం కింద బాల్యదశ సంరక్షణ మరియు విద్య బలోపేతం చేయుటలో భాగంగా, 2025-26 విద్యా సంవత్సరం నుండి హన్మకొండ జిల్లాలోని 45 ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా ప్రీప్రైమరీ పాఠశాలలు ప్రారంభించ బడుతున్నాయని, అందరు తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా విద్యాధికారి వాసంతి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం పిల్లలకు ఆనందదాయకమైన విద్యా వాతావరణాన్ని, బలమైన ప్రాథమిక నైపుణ్యాలను మరియు ప్రాథమిక విద్య సాఫీగా కొనసాగుటకు తగిన అవకాశం కల్పిస్తుందని డి ఈ ఓ వాసంతి తెలిపారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి

*హసన్ పర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త.*

హసన్ పర్తి మండలంలోని బైరాన్ పల్లి( సీతా నాగారం) గ్రామానికి చెందిన బండి సాంబయ్య, సీతంపేట గ్రామానికి చెందిన బోయిని ఓదెలు మరణ వార్తను తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గురువారం ఆయా గ్రామాలను సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. సాంబయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . అదేవిధంగా ఓదెలు మృతదేహంపై పూలవంచే తన ప్రగాఢ సానుభూతిని వెలిబుచ్చాడు సీతంపేట బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు సురేష్ తండ్రిగారైన ఓదెలు అనారోగ్యంతో మృతి చెందడం ఎంతో బాధాకరమని సురేష్ ను ఓదార్చాడు. సాంబయ్య, ఓదేలు మృతితో పార్టీ మంచి కార్యకర్తలను కోల్పోయిందని గుర్తు చేసుకున్నాడు. దయాకర్ వెంట మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్ ఆయా గ్రామాల కార్యకర్తలు, యువత సభ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు ఉన్నారు.

## నేడు వరంగల్ I డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*ఆగస్టు 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:టి.జి.ఎస్.ఆర్.టి.సి వరంగల్1 డిపో లో ప్రయాణికుల సౌకర్యార్థం నేడు 22.08.2025 శుక్రవారం రోజున డయల్ యువర్ డి.ఎం కార్యక్రమము నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పి. అర్పిత ఒక ప్రకటనలో తెలిపారు. 22.08.2025 న శుక్రవారం మధ్యాహ్నం 11:00 గంటల నుండి 12:00 గంటల వరకు 9959226047 ఫోన్ నంబరుకు సంప్రదించాలని కోరారు. హైదరాబాద్, నిజమాబాద్, సిద్ధిపేట, పాలకుర్తి, తరిగొప్పుల రూట్లలో ప్రయాణించే ప్రయాణికులు ఈ కార్యక్రమము లో పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయవలసిందిగా డిపో మేనేజర్ కోరారు . ఇట్టి రూట్లలో ఏమైనా సమస్యలు వుంటే 22.08.2025 న శుక్రవారం మధ్యాహ్నం 11గంటల నుండి 12.00 గంట వరకు నేరుగా 9959226047 ఫోనులో సంప్రదించాలని కోరారు.

## మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

*..హసన్ పర్తి, ఆగస్టు 21, ప్రభాసవార్త.*

విద్యార్థి దశ నుంచే మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కాంగ్రెస్ పార్టీ హనంకొండ జిల్లా మహిళ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ తెలిపారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నారి మహిళా ఆరోగ్య సంకల్ప ప్రియదర్శిని ఉడాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థినిలకు సానిటరీ, నాప్కిన్స్ లను పంపిణీ చేశారు. హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు జోరుక పూల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, కరుణశ్రీ, దివ్య, రేవతి, కే సుకన్య, ఝాన్సీ రాణి, సుగుణ, మేరే, లలిత లతోపాటు మదన్ గౌడ్, గొర్రె కిరణ్ పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు

*ఆగస్టు 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలను హనుమకొండ జిల్లా తీళిళీ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్వి కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఆద్వర్యంలో జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బైరపాక ప్రశాంత్, మాచర్ల శరత్ చంద్ర, జట్టి రాజేందర్ మాట్లాడుతూ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మలిదశ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఎన్నో మలిదశ ఉద్యమంలో యూనివర్సిటీ విద్యార్థులందరి ఏకం చేసి ముందుండి నడిపించిన నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అని, సమైక్యాంధ్రలో లాఠీ, తూటాలకు ఎదురండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించారని, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల నాయకత్వంలో పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని బాధ్యతయుతంగా తీసుకొని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిరంతరం వారి పక్షానా పోరాడుతున్న నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు సృష్టించిన , కేసులు పెట్టిన వాటన్నిటిని ఎదుర్కొని తెలంగాణ విద్యార్థుల, యువత పక్షాన నిలిచారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి టూరిజం డిపార్ట్మెంట్లో సమూలమైన మార్పులు తీసుకొచ్చారని, బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారని గెల్లు శ్రీనివాస యాదవ్ నాయకత్వంలో బిఆర్ఎస్వి విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గొల్ల పల్లి వీర స్వామి, అర్షం మధుకర్, యూనివర్సిటీ నాయకులు పిన్నింటి విజయ్ కుమార్, పస్తం అనిల్, రాసూరి రాజేష్ పూలస భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయ ఈవోగా కె.సుధాకర్ నియామకం

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వా మి దేవస్థానం నూతన కార్యని ర్వహణ అధికారిగా కే.సుధాక ర్ ను నియమిస్తూ హైదరాబాద్ దేవాదాయ ధర్మదాయ శాఖ క మిషనర్ ఉత్తర్వులు జారీ చేశా రు. ఆలయ ఇంచార్జి ఈవోగా అదనపు విధులు నిర్వహించి న అద్దంకి నాగేశ్వర్ రావును అదనపు బాధ్యతల నుండి తొలగించి కే.సుధాకర్ కు అనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గ్రేట్ వన్ కార్యనిర్వ హణ అధికారిగా కె.సుధాకర్ గురువారం బాధ్యతలు చేప ట్టారు.



## సీనియర్ సిటీజన్స్ సమసజానికి మార్గ నిర్దేశకులు

*ప్రభాతవార్తా సుబేదారి:*

నడుస్తున్న సమాజానికి సీనియర్ సిటీజన్స్ మార్గదర్శకులని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి.బి.నిర్మలా గీతాంబ అన్నారు. ఈరోజు ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అధ్యక్షతన న్యాయ సేవా సదన్ బిల్డింగ్ లో ఏర్పాటు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రధాన న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఖిఖితల్లిదండ్రులను దైవసమానులుగా భావించినప్పుడే మనిషి విలువకు అర్ధం అన్నారు. చట్టపరమైన వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. సీనియర్ న్యాయవాది తీగల.జీవన్ గౌడ్ మాట్లాడుతూ ఖిఖివృద్ధుల పాత్ర ఎంతో విలువైనదిగా తెలిపారు. వృద్ధులు అంటే వయసు పెరిగిన వారు కాదు, జీవన అనుభవాల ఖజానా, జ్ఞాన సంపదగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, న్యాయవాదులు, ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బోధనోపకరణాల ద్వారా గుణాత్మక వి మండల స్థాయి కృత్యమేళాలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి.

*హసన్ పర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త.*

బోధనోపకరణాల ద్వారా గుణాత్మకమైన విద్యను అందించవచ్చు అని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి పేర్కొన్నారు. గురువారం హసనపర్తి బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధనోపకరణాల కృత్యమేళాను సందర్శించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 50 పాఠశాలల నుంచి తెలుగు, ఇంగ్లీష్, గణితము, సామాన్య శాస్త్రాలకు సంబంధించి 55 బోధన ఉపకరణాలను ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సొంతగా తయారు చేసి ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధనలో భాగంగా బోధనోపకరణాలను వినియోగించాలి. ఇవి విద్యార్థుల అభ్యాసాన్ని సులభతరం చేస్తాయి. అవగాహన పెంపొందించడమే కాకుండా విద్యార్థులు చదువులో వెనుకబడకుండా ఉంటారు అని సూచించారు. మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్, డి. రవికుమార్, డి. రమాదేవి, లక్ష్మీ మ్రరాజ్యం మరియు న్యాయనిర్ణేతలుగా జిల్లా డీఆర్పీలు బి. చంద్రయ్య, శ్రీపాల్ రెడ్డి, శ్యాంకుమార్, ఆంజనే దేవి, రామన్న, స్వప్న వ్యవహరించారు. కార్యక్రమ అనంతరము ఉత్తమ 10 బోధనోపకరణాలను జిల్లా స్థాయి బోధనోపకరణాల ప్రదర్శనమేలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ మండల విద్యాశాఖ అధికారి ప్రశంసా పత్రాలను అందజేశారు.

# అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

## రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**వరంగల్ బ్యూరో, 21 ఆగస్టు, ప్రభాత వార్త**

వరంగల్ నగర అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, ఇటీవల కురిసిన భారీ వర్షాల పర్యవసానాలపై వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి లతో కలిసి వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో ఎంత శాతం వర్షపాతం నమోదయ్యింది, ఆస్తి, ప్రాణ నష్టం వివరాలు, దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్థంబాలు, ట్రాన్స్ఫార్మర్లు, ఆయా శాఖలు తీసుకున్న చర్యలు, వరంగల్ మామూనూరు ఎయిర్ పోర్ట్, ఇప్పటి వరకూ పూర్తయిన భూసేకరణ ప్రక్రియ, రైతులకు పరిహారం చెల్లింపులు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి చెరువు పూడికతీత పనులు, ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, కుడా ఇన్నర్ రింగ్ రోడ్డు, వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, పనుల పురోగతి, ఆర్వోబీ, ఆర్యుబీ, కొత్త రేషన్ కార్డులు, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే, చేపట్టిన భూసేకరణ ప్రక్రియ, పరిహారం చెల్లింపులు, పనుల పురోగతి, ఇందిరమ్మ ఇండ్లు, ఎంజీఎం ఆసుపత్రి, నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, మార్కెటింగ్, దేవాదాయ శాఖ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, జిడబ్ల్యూ ఎంసీ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై సంబంధిత శాఖలతో కూలంకషంగా సమీక్షా నిర్వహించి సమర్ధ నిర్వహణకు దిశానిర్దేశం చేశారు.



సంబంధిత శాఖల అధికారులు వాటి వివరాలను మంత్రి కొండా సురేఖకు వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తినట్లయితే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. వరద ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పని చేయాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్ నగరాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. వరంగల్ అభివృద్ధికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన డీపీఆర్, టెండర్, పనులు ప్రారంభించడానికి.. పూర్తి చేయడానికి ఒక లక్ష్యాన్ని నిర్ధేశించుకొని పనిచేయాలని సూచించారు. వరంగల్ ప్రాంత చిరకాల స్వప్నమైన మామునూరు ఎయిర్ పోర్ట్ కల త్వరలో సాకారం కానుందని అయితే ఎయిర్ పోర్ట్‌కు అవసరమైన భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. భూ సేకరణకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేవని ఇటీవల ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసినట్టు చెప్పారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌కు సంబంధించి ప్రగతి జరుగుతుందన్నారు. మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రూ. 4,170 కోట్లతో 2057 జనాభాను దృష్టిలో పెట్టుకొని వరంగల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని, పనులను వీలైనంత త్వరగా ప్రారంభించడానికి వీలుగా పనులను విభజించుకొని దశల వారీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భద్రకాళి ఆలయ మాడ వీధులతోపాటు కల్యాణ మండపం, పూజారి నివాసం, విద్యుత్ అలంకరణలను వచ్చే దసరా నాటికి అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రణాళికను రూపొందించుకొని పనిచేయాలని ఆదేశించారు. రోప్‌వే, గ్లాస్‌బ్రిడ్జితో సహా అన్ని పనులు వచ్చే డిసెంబర్ కల్లా పూర్తి చేయాలన్నారు. చారిత్రాత్మకమైన కాకతీయుల కాలంనాటి నిరాదారణకు గురి అయిన దేవాలయాలను పూర్వ వైభవం కల్పించడానికి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని పురావస్తు శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఇటీవల జిల్లా వరంగల్ జిల్లా కలెక్టర్ తో తాను పర్యటించి పరిశీలించామని ఆయా ఆలయాలకు కావాల్సిన అభివృద్ధి కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి తెలిపారు. ఎయిర్ పోర్టుకి అవసరమైన పనుల మీద దృష్టి సారించి వేగవంతంగా భూసేకరణ జరుగుతున్నదని , గత బుధవారం 34 కోట్ల రూపాయలు రైతులకు పరిహారం అందించామని కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, వరంగల్ బస్ స్టేషన్, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, డబుల్ బెడ్రూం లు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అన్నారు. ఐనవోలు మండలంలో ఐదు మూగజీవాలు మృత్యువాత పడ్డాయన్నారు. కంఠాత్మకూరు వాగు ఉధృతి కారణంగా రాకపోకలు ఆగిపోయాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా రోడ్లకు పెద్దగా నష్టం వాటిల్లలేదన్నారు. ఈ సమావేశంలో సాగునీటి పారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు, ఎస్ఈ రాంప్రసాద్, కుడా పీవో అజిత్ రెడ్డి, టీజీఐఐసీ, మున్సిపల్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, తదితర శాఖల ఉన్నతాధికారులతో పాటు హనుమకొండ వరంగల్ జిల్లాలకు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధి పనులు

**భీమదేవరపల్లి ఆగస్టు 21 ప్రభాతవార్త:**



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో శ్రీకృష్ణ ఆలయ అభివృద్ధి పనులు యాదవ సంఘం నాయకులునిర్వహించారు. గురువారం రోజున గురువారం ముల్కనూర్ యాదవ సంఘం నాయకులు మల్లన్న ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కృష్ణ ఆలయ దర్వాజా దాతల సహకారంతో వేద పండితుల మంత్రాలతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు కూకట్ల రాజయ్య, దొంగల కొమురయ్య, జక్కుల రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పేరిట అక్రమ మొరం రవాణా

**నడికూడ, ఆగష్టు 21, ప్రభాతవార్త:**



మండలంలోని రాయపర్తి గ్రామంలో అభివృద్ధి పేరిట, ప్రైవేట్ అవసరాలకు గ్రామంలోని శివారులో నుండి అక్రమంగా జరుగుతున్న మొరం రవాణాను గ్రామస్థులు అడ్డుకున్నారు. సంబంధిత అధికారులు బాధ్యత రహితంగా సమాధానం చెబుతున్నారని, ఎమ్మెల్యే చెప్పారని చెబుతున్నారని గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రామంలో ఎలాంటి అభ్యంతరం లేదని కానీ ప్రైవేట్ అవసరాల కోసం అక్రమంగా మొరం రవాణా చేస్తున్నారని అధికార పార్టీకి చెందిన నాయకులు అక్రమంగా మొరం తరలిస్తూ దందా సాగిస్తున్నారని అయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ మొరం రవాణా ను జరగకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## అదుపు తప్పిన గూడ్స్‌రైల్

### తృటిలో తప్పిన ప్రమాదం

**వరంగల్ క్రైం ఆగస్టు 21 ప్రభాతవార్త**



వరంగల్ రైల్వే స్టేషన్లో ఓ గూడ్స్ రైలు రివర్స్ వస్తు రైల్వే స్టేషన్ ముందున్న ఏటీఎం పక్క గోడను తగిలి విధ్వంసం సృష్టించింది. గోడ ధ్వంసం జరిగినా ఎలాంటి ప్రాణ నష్టం ఎవరికి ఏమి జరగక పోకపోవడంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడ నుండి వరంగల్ కు కాంప్లెక్స్ ఎరువులతో రావలసిన గూడ్స్ రైల్ ప్లాట్ ఫాం పైకి రివర్స్ తీసుకు వచ్చి నిలిపేస్తారు. అనంతరం ఎరువులను దిగుమతి చేసే ప్రక్రియ ఉంటుంది. ఈ క్రమంలో రైల్ రివర్స్ నిలిపే సమయంలో గాడ్ తో పాటు సిబ్బంది ట్రైన్ పైలెట్ కు ఇంస్ట్రక్షన్స్ ఇవ్వాల్సి ఉంటుంది ఈ సమయంలో సిబ్బందికి ట్రైన్ పైలెట్ కు అవగాహన లోపంతో నిర్నీత సమయంలో ఆగాల్సిన ట్రైన్ సుమారు ఐదు ఫీట్ల డిస్టెన్స్ అదుపు తప్పు వెనక్కి రావడంతో సపోర్ట్ ఉండాల్సిన ప్రహరీ గోడ ధ్వంసం అయ్యింది. ఈ సమయంలో కీమెన్ ఇతరత్ర జనాలు లేకపోవడం ప్రాణ నష్టం జరగకుండా అయ్యింది. ట్రైన్ పట్టాలు తప్పకుండ అలాగే వెనక్కి వచ్చి ఆగడం అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయినను జరిగిన నిరక్ష ్యల్ల నష్టానికి బాధ్యులను విచారణ అనంతరం చర్యలు ఉండే అవకాశం ఉంటుందని రైల్వే సిబ్బంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పీఎం ఆవాస్ యోజన సర్వే పనులను

# నెలాఖరులోగా పూర్తి చేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పిఎం అవాస్ యోజన సర్వే పనులను ఈ నెలాఖరు లోపు పూర్తిచేసి ఆన్లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి గృహ నిర్మాణ, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 55,444 ఇండ్లు సర్వే చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 3,359 ఇండ్లు మాత్రమే సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. సర్వే పనులను వేగవంతం చేసి ప్రతిరోజూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని సర్వే పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రతి రోజు




సర్వే నివేదికలు తనకు అందజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపిడీవోలు సర్వే పూర్తి చేయడాన్ని చాలా సీరియస్ గా తీసుకోవాలని తెలిపారు. కాటారం డివిజన్ లో చాలా నత్తనడకన జరుగుతున్నదని వేగం పెంచాలని ఆదేశించారు. వేగం పెంచేందుకు ఎంపిడీవోలకు అదనపు లాగిన్స్ కూడా ఇచ్చామని, డ్రైవ్ చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, అన్ని మండలాల ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా స్మృతివనం

**- మౌళిక వసతుల కల్పనకు చర్యలుచేపట్టాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

స్మృతివనంలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టర్ పాలకుర్తి మండలంలో పర్యటించి పలు సందర్శనలు చేశారు. ముందుగా శ్రీ సోమేశ్వర ఆలయానికి సమీపంలో ఉన్న స్మృతివనమును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్మృతివనం పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండాలని, ఆలయంకు వచ్చే భక్తులు సందర్శించి కాసేపు గడిపే విధంగా తీర్చిదిద్దాలన్నారు. విద్యుత్, సీసీ కెమెరా లు, పిల్లల ఆట వస్తువులు, వనిత టీస్టాల్ ఏర్పాటు, వాచ్‌మెన్, తాగునీటి వసతి తదితర మౌలిక వసతుల ఏర్పాటుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండల సమాఖ్య సమావేశాల నిర్వహణకోసం కేటాయించిన ఫంక్షన్‌హాల్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించి మండలంలోని ప్రజల అవసరాల నిమిత్తం వారు ఏదైనా ఫంక్షన్‌లను నిర్వహించుకునేలా ఎలాంటి ఇబ్బంది లేకుండా వసతులు ఉండాలన్నారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు యూరియా తీసుకున్న రైతుల వివరాలను రిజిస్టర్లో నమోదు చేశారా లేదా అని చూశారు. ఎన్నిఎకరాలు ఉన్న రైతు ఎన్నిబస్తాల యూరియా తీసుకున్నారు, వారి వివరాలను నమోదు చేసారా లేదా అని రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. అలాగే గోదాంలో ఉన్న స్టాక్‌ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సరిపడా యూరియా ఉన్నప్పటికీ కొరత సృష్టించాలని ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు. రైతులను ఎక్కువ సేపు వెయిటింగ్ చేపించకుండా యూరియా అమ్మకాలు త్వరగా కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.




## స్టేట్ ఫోటోగ్రఫీలో కన్సోలేషన్ బహుమతి అందుకున్న గోవర్ధనం వేణుగోపాల్

**జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



186 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని 25ను పురస్కరించుకొని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఉత్తమ వార్తా చిత్రానికి గాను సీనియర్ ఫోటో జర్నలిస్ట్ సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ గోవర్ధనం వేణుగోపాల్ కన్సోలేషన్ ఎంపికయ్యారు. ఈ బహుమతిని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని గురువారం ప్రథమంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ వారు నిర్వహించిన ఉత్తమ వార్త చిత్రానికి బహుమతిని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్ చేతుల మీదుగా ప్రెస్‌క్లబ్‌లో జనగామ సాక్షి సీనియర్ ఫోటోగ్రాఫర్ గోవర్ధనం వేణుగోపాల్ అందుకున్నారు. కాగా, గోవర్ధనం వేణుగోపాల్ పలుమార్లు రాష్ట్రస్థాయి అవార్డును గెలుచుకోవడం గమనార్హం. ఈసందర్భంగా వేణుగోపాల్‌కు జర్నలిస్టు సంఘాలు అభినందనలు తెలియజేశారు.

## బతుకమ్మ కుంట పనులు అందంగా తీర్చిదిద్దాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

**జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మ కుంట పనులు అందంగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ పట్టణంలోని మునిసిపాలిటీ పరిధిలో చేపడుతున్న బతుకమ్మకుంట అభివృద్ధి పనులను మున్సిపాలిటీ ఇంజనీరింగ్ ఉద్యానశాఖ అధికారులతో సందర్శించి పనులను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిస్తూ మొరంనింపి అందంగా తీర్చిదిద్దాలన్నారు. వంపుప్రాంతాలను మరసతో సరిచేయించాలని, విద్యుత్తు వైర్లు సరిచేసి లైట్స్ అన్ని వెలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిల్డ్రన్‌పార్క్‌లో మట్టి అంటకుండా ఆటవస్తువులు చుట్టు ఇసుకను నింపాలని సూచించారు. పార్క్ఆవరణలో చెత్త చెదారం ఉండరాదని, అవసరమైనచోట డస్ట్‌బిన్స్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. పార్కునిర్వహణ ఎల్లవేళలా చేపడుతూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అందమైన పూలమొక్కల కొరకు అడుగులోతు మట్టినితీయించి ఎర్రమట్టిని పోయాలని సూచించారు. నీటిలోపేర్కొన్న నాచును తొలగించేందుకు మత్స్యశాఖ అధికారి సహకారం తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట ఉద్యానశాఖ అధికారి శ్రీధర్‌రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి

**- ఆర్డీవో గోపీరాం**

**బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ఆయా గ్రామాల వారీగా వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని జనగామ ఆర్డీఓ గోపీరామ్ అన్నారు. గురువారం బచ్చన్న పేట మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో సందర్శించి భూ సమస్యలను పరిష్కరించాలని ఎంఆర్ఎలకు సూచించారు. తహసీల్దార్ రామానుజాచారి, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఎంఆర్‌లు వంశీకృష్ణ, మున్వర్, జూనియర్ అసిస్టెంట్ యాకయ్య పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ భగవాన్ ప్రతిమ ఊరేగింపు

**బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



శ్రీ క్రిష్టాష్టమి జన్మదిన ఉత్సవాల్లో భాగంగా గురువారం బచ్చన్నపేట మండలంలోని రామచంద్రాపూర్లో శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమను ఘనంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. త్రైత సిద్దాంత ప్రభోసేవాసమితి ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రతిమను ఊరేగించారు. గ్రామ నడిబొడ్డున వేదిక నిర్మించి ప్రతీరోజు ఉదయం, సాయంత్రం జ్ఞాన రిత్యీపూజలు, భగవద్గీత శ్లోక పారాయణాలు నిర్వహించారు. నేటితో ఈఉత్సవాలు ముగిసినట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు కొన్నె ఉపేందర్, జనగామ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్, భువనగిరి, దేవేంద్ర, చేర్యాల, పంచకరి, రామారాజు, శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ, శంకర్, యాదగిరి, శాంతి కుమార్, సుకన్య, జయమ్మ, లత, ధనలక్ష్మీ, రాజేశ్వరీ పాల్గొన్నారు.

## ఎదురెదురుగా బైక్‌లు ఢీ.. వ్యక్తి మృతి

**బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్నఘటనలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలంలోని బండనాగారం శివారులోని లక్ష్మామాపూర్ కమాన్ వద్ద చోటుచేసుకుంది. గురువారం సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం మర్మముల గ్రామానికి చెందిన మల్లిపెద్ది సత్యనారాయణ (53) జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం గొడవటూరు గ్రామంలోని సిద్దేశ్వర దేవస్థానం సుధీశ్వరుని దర్శనం చేసుకుని మర్మాములకు తిరిగి వెళ్లుతున్న క్రమంలో లక్ష్మాపూర్ కమాన్ వద్ద తమిళనాడు రాష్ట్రం కర్నూలు జిల్లా భువనగిరి గ్రామానికి చెందిన మురగంటి రంజిత్ కుమార్ ద్విచక్రవాహనంతో ఎదురుగా వచ్చి సత్యనారాయణ బైక్‌కు ఢీకొనడంతో సత్యనారాయణకు తీవ్రగాయాలు కాగా, చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో ఆర్‌విఎంకి ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లేసరికి మలిపెద్ది సత్యనారాయణ మరణించినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య మలిపెద్ది నాగలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై హమీద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వినాయక మండపాలకు అనుమతులు తీసుకోవాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

బచ్చన్నపేట మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎస్సై హమీద్ సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు గ్రామాల్లో జరుపుకునే వినాయక నవరాత్రోత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. విగ్రహం ఎత్తు ఎంత ఉందో, ఏఏ గ్రామంలో ఎన్నిఏర్పాటు చేస్తున్నారో వివరాలను పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. యూత్ కమిటి సభ్యులు, నిర్వాహకులు ప్రశాంతంగా ఉత్సవాలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఈ నెల22న ప్రతీఒక్క నిర్వాకుడు పోలీస్ స్టేషన్కు రావాలని ఆయన సూచించారు. వివరాలను అందించి ఉత్సవాల విజయవంతంకు సహకారం అందించాలన్నారు.

## ప్రజాసమస్యలు గాలికి వదిలేసిన ఉన్నతాధికారులు

**- గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి**

**రఘునాథపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



సంవత్సరాల తరబడి గుంతల మయమై ప్రమాదాలు జరుగుతున్న రోడ్డును మరమ్మతులు చేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని సిపిఎం రఘునాథపల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. గురువారం సిపిఎం రఘునాథపల్లి మండలకమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో అంగడి రూట్‌లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారాయణపురం, బానాజీపేట, కంచనపల్లి, గబ్బెట, కన్నాయపల్లి, కోడూరు, శివాజీనగర్, మల్లంపల్లి కలుపుతూ సుమారు 10గ్రామాల ప్రజలు నిత్యంరద్దీగా ఉండే రోడ్డుపట్ల అధికారులు నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. ఈరోడ్డు నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటూ పెద్దపెద్ద భారీ వాహనాలు ఈరోడ్డుపై నడుస్తాయని, కాగా, అనేక సందర్భాలలో బోల్తాపడిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. అలాగే అనేకమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలై ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం జరిగాయన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున వర్షం ద్వారా ఏర్పడిన గుంతలలో వర్షపునీరు చేరి గుంతలలోతు తెలియక అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నారని, అలాగే ప్రతి గురువారం ఇక్కడ అంగడి జరుగుతున్నది ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని, ఇప్పటికైనా వెంటనే ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రయాణికులను కాపాడాలని వారు కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో రోడ్లను దిగ్బంధిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పొదల నాగరాజు, కడారి ఐలయ్య, పొదల లవకుమార్, కడారి ఆంజనేయులు, ఆరూరి యాదగిరి, పొదల దేవేందర్, వెంకటయ్య మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ హాస్టళ్లను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ అన్నారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. సర్వే నిర్వహించిన అనంతరం 9 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ మాట్లాడుతూ 19 నెలలు గడుస్తున్నప్పటికీ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా వారిపైన సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని అన్నారు హాస్టల్లో మెస్ చార్జీలు పెంచుతామని చెప్పినటువంటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చినటువంటి హామీల ప్రకారం పెంచినట్టే పెంచారు కానీ ధరలకనుగుణంగా పెంచలేదని అన్నారు దేశంలో ధరలు ఆకాశాన్ని అనుకుంటున్నాయి అదేవిధంగా కుటుంబాల నుండి గ్రామీణ ప్రాంతాల నుండి పేద




విద్యార్థులు హాస్టల్లో ఉండి చదువుకుందామని హాస్టల్లో ఉంటున్న విద్యార్థులపై ఈ యొక్క ప్రభుత్వం కర్కశంగా వ్యవరిస్తుందని అన్నారు హాస్టల్లో పలు సమస్యలతోటి విద్యార్థులు నానా రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు అదేవిధంగా వర్షాకాలం సమయంలో ఎక్కడికక్కడ సమస్యలతో విలేజ్ తాండవం చేస్తుందని అన్నారు. అదేవిధంగా మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం వలన వర్షాలకు విద్యార్థులకు విష జ్వరాలు, వైరస్ లాంటివి సోకుతుందని అన్నారు అదేవిధంగా హాస్టల్లో బాత్రూంలోకి సరిగా డోర్ లేవని వాపోయారు ప్రహరీ గోడ మొత్తం పగులుతున్న దానిని పట్టించుకునే నాధుడే లేదని అన్నారు కనీసం హాస్టల్ పైన అధికారుల పర్యవేక్షణ లేదని అన్నారు హాస్టల్ లో కిటికీలు లేకపోవడం వలన ఉన్న వాటికి జాలి లేకపోవడం కూడా దోమల కాటుకు విద్యార్థులు గురవుతున్న పరిస్థితి ఉంది కాబట్టి ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి హాస్టల్లోని సమస్యలను పరిష్కరించాలని అన్నారు లేని ఎడల పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జాన్సన్, శివకుమార్, మోహన్ తదితర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

దుగ్గొండి, ఆగస్టు 21, ప్రభాతవార్త



నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, డీపీఎం రేవతి అన్నారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉల్లాస్ మండల స్థాయి ఉపాధ్యాయులు, వీవోఏలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా మార్చి సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ ముఖ్య ఉద్దేశమన్నారు. తెలంగాణలో వందకి 66 మంది మాత్రమే అక్షరాస్యులుగా ఉన్నారని మిగిలిన వారందరు నిరక్షరాస్యులుగా మిగిలిపోయారని వారందరిని అక్షరాస్యులుగా మార్చడమే ఉల్లాస్ లక్ష్యమన్నారు. నిరక్షరాస్యత దేశాభివృద్ధికి ఆటంకంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో మహిళలందరు చదువుకొని రాయాలన్నారు. 15 సంవత్సరాలు పైబడిన నిరక్షరాస్యులు, అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. చదవడం రాయడం ప్రాథమిక గణిత భావనాలు నేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జిల్లా ఏపీఎం శ్రీనివాస్, రమేష్, సిఆర్పిలు సిహెచ్ రామకృష్ణ, రఘుపతి, ఉపాధ్యాయులు పోలోజు బిక్షపతి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, నాగిరెడ్డి, భాస్కర్, రాజు, శ్రీపతిరెడ్డి, శ్రీనివాస్, పద్మజ, ఎనిమ, సీలు బాబు, మోహన్‌బాబు, సిఆర్పిలు శోభన్, సరిత, అరుణ, సుశీల, వీవోఏలు కవిత, రజిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువుల పట్ల అధిక శ్రద్ధ కనబర్చాలి

-డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



విద్యార్థులు చదువుల పట్ల అధిక శ్రద్ధ వహించడం ద్వారా మేలైన ఫలితాలు పొందుతారని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. గురవారం బిట్స్ ఇంజనీరింగ్ మొదటి సంవత్సర ప్రవేశ విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కఠిన శ్రమ, అంకితభావం, దృఢ సంకల్పం ద్వారా అతికూల పరిస్థితుల్లో కూడా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని విద్యార్థులకు ప్రేరేపణ కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, ఉపన్యాసకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

దుగ్గొండి, ఆగస్టు 21, ప్రభాతవార్త



మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన రామగిరి రవి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గురువారం నర్సంపేట కాంగ్రెస్ పార్టీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో క్లస్టర్ ఇంచార్జి గోగుల ప్రకాష్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దె కృష్ణంరాజు, నాయకులు గాదెం ఎల్లయ్య, గోగుల శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి అశోక్, పొలదుగుల కుమారస్వామి, రవి, పొడిశెట్టి బిక్షపతి, నేదురు రాజేశ్వర్‌రావు, నేదురు రాజశేఖర్, జనగాం మహేష్, కానుగుల స్వామి, మురారి రమేష్, మోటం మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

-బిఆర్ఎస్ నాయకుల పరామర్శ....

మహ్మదపురం గ్రామానికి చెందిన రామగిరి రవి అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం చిత్రపటానికి నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో మాజీ ఎంపిటిసి చింత లావణ్య యుగేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆడెపు రాజు, ప్రధాన కార్యదర్శి మురహరి కుమాస్వామి, యూత్ అధ్యక్షులు బొడిగె బాలకృష్ణ, ఉపాధ్యక్షులు సుధాకర్, నాయకులు అంబిరి రమేష్, మారెల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ రాకను విజయవంతం చేయండి

నెక్కొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త



ఈనెల 29న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నెక్కొండకు రాకను విజయవంతం చేయాలని దళితరత్న కళ్ళపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ కోరారు. ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గురువారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నెక్కొండలో వృద్ధులు వికలాంగులు వితంతువులు మహసభ నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 29నమంద కృష్ణ మాదిగ నెక్కొండకురాకను విజయవంతం చేయాలని, నాలుగు మండలాల మహాసభ నెక్కొండ. చెన్నారావుపేట. కేసముద్రం. ఇనుగుర్తి. మండలాలకు చెందిన. వికలాంగులు. వృద్ధులు. వితంతువులు. ఒంటరి మహిళలు చేయూత పింఛన్దారులు. గీత కార్మికులు. బీడీ కార్మి కులు. ఆసరా పింఛన్దారు లందరూ మహాసభలు మహాసభను విజయవంతం చేయాల్సారు. పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులుగ్యార శ్యాం ప్రసాద్, శాంత. కందిక వీరస్వామి యాకయ్య. కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఊరేగింపుగా సాగిన మారెమ్మ తల్లి విగ్రహం

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



పట్టణంలోని ద్వారక పేటలో నూతన మారెమ్మ తల్లి ఆలయం దాతలు మోతే తిరుపతిరెడ్డి అరుణాదేవి లా ఆధ్వర్యంలో గతంలో ఆలయం నిర్మించగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన చేయు నిమిత్త గురువారం మోతే వంశస్తుల అమ్మవారు మారెమ్మ తల్లి విగ్రహాన్ని భాజా భజంత్రీల నడుమ మోతే వారి ఇంటింటా అమ్మవారికి ఘనంగా మంగళహారతులతో స్వాగతం పలుకుతూ టెంకాయలు సమర్పించగా ఆలయానికి చేరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో మోతె తిరుపతి మాట్లాడుతూ గత వంద సంవత్సరాల క్రితం మోతే వంశస్తులచే నిర్మించబడిన ఆలయం ద్వారక పేట గ్రామ అభివృద్ధిలో అమ్మవారి ఆశీస్సులు ఉన్నవి అని నమ్ముతూ శిథిలవస్తులో ఉన్న ఆలయాన్ని నూతన ఆలయ అభివృద్ధి చేయగా దాతలుగా వచ్చిన వారిని అభినందిస్తూ అమ్మవారి దీవెనలు పంచభూతాల దీవెనలతో భూ ప్రపంచం పాడి పంటలు అభివృద్ధి తో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని భావిస్తూ ఆలయ పూజారి బండెల రామస్వామి పూజ నిర్వహణలో విగ్రహ ప్రతిష్ఠాపనకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని కోరారు. మోతే సంపత్ రెడ్డి, మోతే నరేందర్ రెడ్డి, మోతే రాజశేఖర్ రెడ్డి, మోతే వేణు ప్రసాద్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



పంట సాగులో సస్యరక్షణ చర్యలపై తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, పీజేటీఏయు వ్యవసాయ కళాశాల విద్యార్థులచే పట్టణ పరిధిలోని మహేశ్వరం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పత్తిలో సస్యరక్షణ చర్యలపై కాండానికి పూత పెట్టుట(బొట్టుపెట్టుట పద్దతి)పై వివరించారు. ఈ పర్యావరణ అనుకూల పద్దతిలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించి కాండానికి నేరుగా దైహిక పురుగుమందులను పూయడం ద్వారా సాంప్రదాయ పద్దతులలో పోలిస్తే కాండం వాడటానికి 3-4 తక్కువ పురుగు మందులు పిచికారి అవసరమవుతుందని దీని వలన ఎకరానికి రూ.1970 ఖర్చు ఆదా అవుతుందని కాండం వాడకంతో పత్తి దిగుబడి 6-11 శాతానికి అధికమవడానికి అవకాశం ఉంటుందని శాస్త్రవేత్తలు సూచించారు. సస్య రక్షణ చర్యల్లో భాగంగా ఏఈవో అశోక్, వినేకర్, సంధ్య ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట సబ్‌జైల్‌లో మహిళా ఖైదీ మృతి

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



పట్టణంలోని సబ్ జైలులో ఓ మహిళా ఖైదీ ఆకస్మికంగా మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హన్మకొండ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఓ కేసులో నిందితురాలైన పెండ్యాల సుచరిత ఈ నెల 13న నర్సంపేట సబ్‌జైలుకు వచ్చినట్లు తెలుస్తోంది. సుచరిత అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సదరు మహిళా నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిసింది. ఇట్టి విషయమై సబ్‌జైలర్ అధికారి వివరణ కోరగా పోస్టుమార్టం అనంతరం పూర్తి సమాచారం ఇస్తామని తెలిపారు.

# కొరికిశాల కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

**చిట్యాల, (మొగుళ్లపల్లి):**

మండలంలోని కొరికి శాల కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ నాగరాణి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి, విద్యార్థినిలకు వైద్య పరీక్షలు చేశారు. గతంలో ఇదే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థినిలు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే, ఈ నేపథ్యంలో గురువారం 8 మంది విద్యార్థినీలు వైరల్ ఫీవర్స్ తో, ఇందులో నలుగురు విద్యార్థినిలకు జ్వరంతోపాటు, వాంతులు చేసుకున్నారు. ఈ విషయం ఫుడ్ పాయిజన్ గా భావించి సోషల్



మీడియాలో వైరల్ అయింది. విషయాన్ని తెలుసుకున్న డీఈఓ రాజేందర్, జిల్లా ఇన్చార్జి వైద్యాధికారిని సునీత, మొగుళ్లపల్లి ఎస్సై అశోకులు హుటాహుటిన ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యార్థినిలతో మాట్లాడారు. అయితే అప్పటికే కస్తూర్బా గాంధీ పాఠశాలలో జ్వరంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిలకు క్యాంపు నిర్వహించి, వైద్య పరీక్షలు చేయించారు. పరిస్థితిపై ఎస్ఓ శైలజను అడిగి తెలుసుకున్నారు. ఫుడ్ పాయిజన్ కాలేదు అనే విషయాన్ని తెలుసుకొని అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి శాపంకి భోజనం చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవమని తేల్చి చెప్పారు.




## గ్రామంలో జరుగుతున్న గొడవలకు ఎలాంటి సంబంధం లేదు

**పంచిక కుమారస్వామి.**

**చిట్యాల, ఆగస్టు 21 ప్రభాతవార్త:**



గిద్ద ముత్తారం, కాల్వపల్లి గ్రామాలలో జరుగుతున్న గొడవలకు తనకు ఎలాంటి సంబంధం లేదని, గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన పంచిక కుమారస్వామి స్పష్టం చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ విషయాలలో జరుగుతున్న గొడవలకు తనకు ఎలాంటి సంబంధం లేకుండా కొంతమంది నాయకులు తమ పేరు ప్రస్తావించడాన్ని తప్పు పట్టారు. సామాన్య కార్యకర్త దశ నుంచి కాంగ్రెస్ పార్టీని గ్రామాలలో బలోపేతం చేసినట్లు చెప్పారు. తనకున్న రెండు ఎకరాల భూమి ఆక్రమణకు గురైందని, ఈ విషయమై సీఎం గ్రీవెన్స్ తో పాటు, ఇతర జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఇతర గొడవలకు తనను అపాదిస్తూ పేరు ప్రస్తావించడం సరేంది కాదని సూచించారు.

## యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పంచిక కుమార స్వామి యాదవ్

**చిట్యాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



మండలంలోని గిద్దే ముత్తారం గ్రామానికి చెందిన పంచిక కుమార స్వామి యాదవ్ ను యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కూరాకుల నాగభూషణం యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజా సంఘాల లో చురుకు గా పనిచేస్తున్నారని ఆయన సేవలు తెలంగాణ యాదవ మహాసభ కు అవసరం గా భావించి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. యాదవులను చైతన్య చేసి యాదవ సంఘాలను బలోపేతం చేయాలని కోరారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం యాదవ్, ప్రధాన కార్యదర్శి ఏష బోయిన సాంబయ్య, జిల్లా అధ్యక్షుడు జున్ను సదయ్య లకు కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

## హత్యకేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**మహముత్తారం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



వేరే వ్యక్తితో అక్రమ సంబందం పెట్టుకొని భర్తను మద్యంలో విషం కలిపి చంపిన భార్య మారపాక స్వప్న, ఆమె ప్రియుడు లింగమల్ల పవన్ కళ్యాణ్‌లకు జీవిత ఖైదుతో పాటు ఇద్దరికి చెరో 1000 రూపాయలు జరిమానా విధిస్తూ గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్ బాబు తీర్పు వెల్లడించారు. కేసు యొక్క పూర్వపరాల ప్రకారం..జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడవిముత్తారం మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన మారపాక దేవేందర్ అనునతనికి మారపాక స్వప్నతో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు సంతానం ఉన్నారు. ఈ క్రమంలో మారుపాక స్వప్నకు అడవిముత్తారం గ్రామానికి చెందిన లింగమల్ల పవన్ కళ్యాణ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, అది అక్రమ సంబందానికి దారితీసింది. ఈ క్రమంలో భార్యా భర్తలకు గొడవలు జరిగినవని, దీనితో తన భర్తను ఎలాగైనా చంపాలనే ఉద్దేశ్యంతో పథకం ప్రకారం తేదీ 20.08.2020 రోజున మద్యాహ్నం 3గంటల సమయంలో స్వప్న తన ప్రియుడు పవన్ కళ్యాణ్ తెచ్చి ఇచ్చిన మద్యంలో విషం కలిపి త్రాగించగా అతను అపస్మారక స్థితిలోకి వెళ్ళి చనిపోయాడు. ఇట్టి విషయంలో మృతుడు మారపాక దేవేందర్ తండ్రి మారపాక నర్సయ్య ఫిర్యాదు మేరకు అప్పటి అడవిముత్తారం ఎస్సై శ్రీనివాస్ అనుమానస్పద మరణం క్రింద కేసు నమోదు చేశారు. తదుపరి అది హత్యగా నిర్ధారణ కాగా అప్పటి కాటారం సీఐ హతిరామ్ నిందితులు ఇద్దరిని అరెస్ట్ చేసి సరియైన సాక్షాదారాలలో కోర్టులో చార్జీషీట్ ఫైల్ చేశారు. లైజన్ ఆఫీసర్ గాండ్ల వెంకన్న ఏఎస్సై ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ కె.రమేష్ కోర్టులో సాక్షులను ప్రవేశ పెట్టగా, పబ్లిక్ ప్లాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించారు. సాక్షుల విచారణ అనంతరం నిందితులు ఇద్దరిపై నేరం రుజువు అయినందున న్యాయమూర్తి నిందితులకు శిక్షలు ఖరారు చేశారు. ఇట్టి కేసులో సమర్ధవంతంగా పని చేసి నిందితులకు శిక్షపడేలా చేసిన అప్పటి దర్యాప్తు అధికారులను, ప్రస్తుత కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జునారావు, అడవిముత్తారం ఎస్సై మహేందర్ కుమార్‌లను, కోర్ట్ లైజన్ ఆఫీసర్, కోర్టు కానిస్టేబుల్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించినారు.

## రూ 10.20 లక్షల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్ అందజేత

**చిట్యాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన చింతకింది రాజమణి గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఆమె పేర శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో రూ 35 వేల వార్షిక ప్రీమియంతో ఆరు సంవత్సరాల క్రితం పాలసీ చేశారు. ఆ పాలసీకి సంబంధించిన బీమా క్లెయిమ్ పెన్షన్ తో పాటు రూ 10,20 లక్షల చెక్ ను నామినీ మృతురాలి భర్త చింతకింది రవి కి వరంగల్ డి ఏం వరప్రసాద్ , పరకాల బ్రాంచ్ మేనేజర్ రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా పాలసీలు తీసుకోవాలని కోరారు. ఆదాయానికి తగినంత బీమా ప్రతి కుటుంబానికి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్స్ అల్లం రాజు ,జంగిలి అనూష, రాజేందర్,తిరుపతి గ్రామ పెద్దలు రాంరెడ్డి, జనార్దన్ రెడ్డి సంస్థ ఉద్యోగులు సందీప్,అనిల్ , గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**50 కిలోల బియ్యం పంపిణీ**

**చిట్యాల, ఆగస్టు 21 ప్రభాతవార్త:**



మండల కేంద్రం శివారు రాంనగర్ కాలనీకి చెందిన పర్లపల్లి భద్రమ్మ అనారోగ్యం ఇటీవల మృతి చెంది ంది. మృతురాలి కుటుంబ సభ్యులను బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ లు పరామర్శించి ఓదార్చారు. అనంతరం 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మంచిగా మహేష్, పెరుమాండ్ల రాజు, గజనాల రవీందర్, చింతల రాజేందర్, కేంసారపు ప్రభాకర్, వల్లాల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ ఎన్నిక

**చిట్యాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని గణేష్ వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల నూతన కమిటీని స్థానిక వ్యవసాయ మార్కెట్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు తాటి పెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఉత్సవాల కమిటీ అధ్యక్షుడిగా వల్లాల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా క్యాతరాజు మల్లేష్, మేడిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మైదం శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా ఉయ్యాల రమేష్, కోశాధికారిగా చిలగాని నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా ఓదెల శ్రీహరి, ఈగ కోటేశ్వర్, మహమ్మద్ అక్బర్, మామిడి శెట్టి తిరుపతి, చింతకింది దశరథం, భీమారం ప్రమీల, పట్టేం రాజు, మహమ్మద్ వలి, పోతుగంటి సంతోష్ లను ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షుడు తాటిపల్లి శ్రీనివాస్ తెలిపారు.



# పారదర్శకంగా రైతులకు ఎరువుల పంపిణీ

**మల్హార్‌రావు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా ఎరువుల క్రయవిక్రయాలు జరుగుతున్నాయని సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య గురువారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈనెల 19వ తేదీ మంగళవారం మార్క్ఫెడ్ సంస్థ నుంచి సంఘానికి 20టన్నుల యూరియాతో లారీ రావడం జరిగిందని, సాయంత్రం సమయంలో వచ్చిన లారీని దిగుమతి చేసుకుంటున్నా క్రమంలో తాడిచర్ల మరియు చుట్టుపక్కల గ్రామాల రైతులు యూరియా కోసం వాహనాలు తీసుకోని రావడం జరిగిందని అట్టి రైతులకు సాయంత్రం సమయం అయింది కాబట్టి మరునాడు ఉదయం యూరియా పంపిణీ చేస్తామని సొసైటీ సిబ్బంది చెప్పారు కానీ దూర ప్రాంతం నుండి వచ్చిన వేరే గ్రామ రైతులు తాము కిరాయికి వాహనాలు తీసుకొని రావడం జరిగిందని మళ్లీ రేపు రావాలంటే తమకు నష్టం వాటిల్లుతుంది అని వాగ్వివాదానికి దిగడంతో కొంతమంది రైతులకు అదే రోజు సాయంత్రం నిబంధనలకు లోబడి మాత్రమే యూరియా విక్రయించడం జరిగిందని ఆయన వివరించారు. అంతేకాని ఎరువులు చోరీ కానీ, పక్క దారి



పట్టించటం జరగలేదని, ప్రస్తుత పరిస్థితులను ముందే గ్రహించి రైతులకు ఇబ్బంది కలగకుండా పాలకవర్గం మరియు సిఈఓ సమన్వయంతో రైతులకు యూరియా విషయంలో ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయటం జరుగుతుంది అని వివరించారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు కావాలనే సంఘంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇలాంటి చర్యల వలన లేనిపోని అపోహలతో సంఘానికి యూరియా సరఫరాలో జాప్యం జరిగే ప్రమాదం ఉందని చైర్మన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాలకు జిల్లా యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జిల్లా అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్‌లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పక్కా ప్రణాళిక, రూట్‌మ్యాప్ ద్వారా గణేష్ మండపాల ఏర్పాటు, విగ్రహాల ఎత్తు తదితర అంశాలు పరిశీలించాలన్నారు. ఉత్సవ నిర్వహణ కమిటీలతో ముందస్తు సమావేశాలు నిర్వహించి శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు జరిగేలా చూడాలన్నారు. మండపాల ఏర్పాటులో విద్యుత్ సరఫరా, అగ్నిప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యఆరోగ్యశాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రదేశాల్లో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో చెరువుల్లో అధికంగా నీరు ఉందని చిన్నపిల్లలు, ఈతరాని వారు అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఆయా విభాగాల వారు వారికి కేటాయించిన విధంగా పకడ్బందీగా విధులు నిర్వహించి గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, డిఎస్పి తిరుపతిరావు, సంబంధిత అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# కానిస్టేబుల్ బలరాములుకు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ పి.ఎస్‌లో పనిచేస్తున్న 1998బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ ఎ.బలరాములు హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ హెడ్‌కానిస్టేబుల్ బలరాములుకు బ్యాడ్జి పిన్‌చేసి అభినందనలు తెలిపారు. పదోన్నతి విధుల పట్ల ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా బాధ్యతాయుత భావాన్ని పెంచుతుందని కొత్త పదవిలో ప్రజలకు మరింత నిబద్ధతతో, సమర్థతతో సేవలందించాలని ఎస్పి సూచించారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

**-సూరం సుధాకర్‌రెడ్డి**

బయ్యారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సూరం సుధాకర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సుమారు ఇంకా 3లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అత్యవసరమన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణకు 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్రం కేటాయించగా ఇప్పటి వరకు 5.32 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయిందని, 3లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉండడం వలన రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జె.పి నడ్డాకు ఇప్పటికే రాష్ట్ర ఎంపిలు వినతిపత్రాలు ఇచ్చారని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా కేంద్రానికి అనేకసార్లు లేఖలు రాశారని తెలిపారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా యూరియాను సరఫరా చేయకుండా తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి మంజూరైన కేటాయింపులకు అనుగుణంగా యూరియాను వెంటనే పంపాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# యూరియాపై రైతుల ఆందోళన అవసరం లేదు

**-ఆర్డీవో కృష్ణవేణి**

బయ్యారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:



యూరియాపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి రైతుకు యూరియా అందిస్తామని ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. గురువారం మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, తహశీల్దారు నాగరాజులతో కలసి మండలంలోని గంధంపల్లి శ్రీదివ్య ఫర్టిలైజర్ షాపుల ద్వారా రైతులకు పంపిణీ చేస్తున్న యూరియా ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం ఉన్న యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా ప్రతి ఒక్కరికి యూరియా సరఫరా చేయాలని సూచించినందున అందుకు తగిన విధంగా చర్యలు తీసుకొని సంబధిత వ్యవసాయ, సహకార అన్నివిభాగాల సిబ్బంది సమన్వయంతో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో యూరియా పంపిణీలో నిమగ్నమై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామారావు, నాగరాజు, ఎస్సై తిరుపతి, ఆర్.ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడాలి

గార్ల, ఆగస్టు 21, ప్రభాతవార్త:




విద్యారంగ సమస్యల పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంధసిరి జ్యోతిబసు, పల్లె మధులు అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి జీపుయాత్ర గురువారం గార్ల మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా 500మంది విద్యార్థులతో మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని విమర్శించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేవని మండిపడ్డారు. రాంపురం హై లెవల్ బ్రిడ్జి నిర్మించకపోవడం వలన రాంపురం, మద్దివంచ గ్రామాల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు. ఈ జీపుయాత్రకు ఐద్వా మహిళా జిల్లా నాయకురాలు అలువాల సత్యవతి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీర్, రాకేష్, ఆకాష్, మహేష్, అజిత్, శృతి, సమీర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను పట్టించుకోకుంటే పతనం తప్పదు

గార్ల, ఆగస్టు 21, ప్రభాతవార్త:

రాష్ట్రంలో రైతులు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాబోయే రోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పతనం తప్పదని సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జి.సక్రు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రైతంగానికి యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాయన్నారు. రైతులు సహకార సంఘం కార్యాలయాల ఎదుట తెల్లవారుజాము నుండే బారులు తీరారని, వారికి త్రాగడానికి కనీసం నీరుకూడా లేదని, మందు కట్టలు ఎప్పుడు అందుతాయో తెలియక రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రైతులకు సమాచారం ఇవ్వడానికి ప్రత్యేకంగా అధికారిని ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమస్యపై ఈ నెల 22న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడం జరుగుతుందని ఈ ధర్నాలో రైతులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మానియా, శంకర్, కోటి, లచ్చు తదితరులు పాల్గొన్నారు.



# ఆకేరు ఆనకట్ట ఆనవాళ్లు లేకుండా పాయే

చిన్నగూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ఆకేరువాగు పరివాహక ప్రాంత రైతుల ప్రయోజనాల కోసం సాగు, త్రాగు నీటి అవసరాల కోసం 1964లో చిన్నగూడూరు, ఉగ్గంపల్లి గ్రామాల మధ్యలో ఆకేరువాగుమీద ఆనకట్ట నిర్మించడం జరిగింది. గతేడాది కురిసిన భారీ వర్షాలకు వరదలు ఉద్ధృతంగా రావడంతో ఆకేరువాగు ఆనకట్టతో పాటు పంట పొలాలకు నీరు వెళ్లాల్సిన కుడి కాలువకు గండి పడి కట్టతెగిపోయి ఆనకట్టలో చుక్కనీరు లేకుండా వెళ్లిపోయాయి. అదేవిధంగా బ్రిడ్జికి ఆనుకొని ఉన్న రోడ్డు కూడా కొట్టుకపోయింది. ఆ రోడ్డును తాత్కాలికంగా మరామత్తులు చేసిన అనంతరం బ్రిడ్జి నుండి రాకపోకలు మళ్లీ యదావిదిగా ప్రారంభమైయ్యాయి. గత యేడాది నుండి ఇప్పటి వరకు ఆనకట్ట మరామత్తులు, ప్రధాన గండిని పూడ్చడం లాంటి పనులకు ప్రభుత్వం పూనుకోలేదు. మళ్లీ వర్షాకాలం ప్రారంభమై ఎగువన కురుస్తున్న వర్షాలకు ఆకేరుకు భారీ వరద వస్తుంది. వరద నీరు నిల్వకుండా కాలువ గండి నుండి నీరు వృధాగా పోతుంది.

-ఆందోళన చెందుతున్న ఆకేరు పరివాహక ప్రాంత రైతులు:

మండలంలోని చిన్నగూడూరు, ఉగ్గంపల్లి, జయ్యారం, మన్నెగూడెం, విస్సంపల్లి గ్రామల ఆకేరువాగు పరివాహక ప్రాంతం సుమారు 3వేలకు పైగా విస్తీర్ణంలో రైతులు వరిపంటను సాగుచేస్తున్నారు. ఆనకట్టలో నీరు నిల్వ లేకుండా వరద మొత్తం కుడి కాలువ ద్వారా వెళ్లిపోవడంతో పంట సాగుచేస్తున్న రైతులు భయాందోళనకు గురువుతున్నారు. ఆనకట్ట తెగి సంవత్సరం దాటినా ఇంతవరకు అధికారులు, నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఈ ప్రాంత రైతులు ఆరోపిస్తున్నారు. త్రాగునీరు ఇటు సాగునీరుకు ఇబ్బంది అయ్యే ప్రమాదం ఉందని ఆకేరు పరివాహక ప్రాంత గ్రామస్థులు, రైతులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# చిన్నగూడూరు మండల వాసికి డాక్టరేట్ పురస్కారం

చిన్నగూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:

వరంగల్‌లోని గీసుకొండ ప్రభుత్వ మోడల్ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న చిన్నగూడూరు మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన దుండి అశోక్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం 84వ స్నాతకోత్సవ సభలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, ఇస్రో చైర్మన్ డాక్టర్ నారాయణ్‌లు ఆంగ్ల విభాగంలో దళిత మహిళా సాహిత్యంలో డాక్టరేట్ ప్రధానం చేశారు. నేరేటివ్స్ ఆఫ్ రెసిస్టెన్స్ ఏ స్టడీ ఆఫ్ ఐడియాలజీ అండ్ సోషల్ క్రిటిసిజం ఇన్ ద సెలెక్ట్ షార్ట్ స్టోరీస్ ఆఫ్ గోగు శ్యామల అండ్ జూపాక సుభద్ర అనే పరిశోధన గ్రంథం ప్రొఫెసర్ బి.అశోక్ పర్యవేక్షణలో పూర్తి చేయడంతో డి.అశోక్‌ను డాక్టరేట్ వరించింది. ఇస్రో చైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట్ పురస్కారం అందుకోవడం పట్ల చిన్నగూడూరు మండల, పగిడిపల్లి గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

# కెసిఆర్ పాలన రైతులకు స్వర్ణ యుగం

## మాజీమంత్రి సత్యవతి రాథోడ్

నరసింహుల పేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

రైతుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక సొసైటీ ఆవరణలో యూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతున్న కష్టాన్ని చూసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో రైతులకు ఒక స్వర్ణ యుగం లాంటిదని 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రైతు కూడా ఎరువుల కోసం రోడ్డు ఎక్కిన దాఖలు లేవన్నారు టిఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ముందస్తు ప్రణాళికతో రాష్ట్రానికి కావలసిన ఎరువులు ఏర్పరచుకొని రైతులకు ఎలాంటి కొరత లేకుండా



అందించడం జరిగిందన్నారు ఇదే కాకుండా వర్షాకాలం ప్రారంభం ప్రారంభమై పంటలు వేసే దశలోనే పంటలకు కావలసిన పంట పెట్టుబడి సాయం ప్రమాదవశాత్తు రైతు చనిపోతే వారి కుటుంబానికి భరోసాగా ఐదు లక్షల బీమా కల్పించి రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడిందన్నారు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఏ ఒక్క రైతు కూడా ప్రశాంతంగా లేరన్నారు ఒకవైపు సీజన్ సీజన్ పంటలకు కావలసిన యూరియా లేక వృద్ధులు మహిళలు రోజంతా పస్తులుండి ఒక్క యూరియా బస్తా కోసం అనేక కష్టాలు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు ఇంత ఇబ్బంది ఎదుర్కొంటున్న రైతులకు కావలసిన ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలం కావడంతో పాటు పరిపాలనపై కూడా అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇప్పటికైనా రైతులకు కావలసిన యూరియాను ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రైతులకు అందించాలని లేనిపక్షంలో రైతుల పక్షాన టిఆర్ఎస్ పార్టీ ముందుండి రైతులు కావాల్సిన ఎరువులు అందించేందుకు ప్రభుత్వంతో పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అటవీ అధికారుల అండతో అర్ధరాత్రి మట్టి దందా

ఇనుగుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త



మండలంలోని ఇనుగుర్తి నార్త్ బీట్ లో అటవీ అధికారుల అండతో మొరం దందా జోరుగా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది గొడ్డలి పట్టుకొని అడవికి వెలితెనే సహించని అటవీ అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా అటవీ నుండి మట్టి తరలిస్తున్న పట్టించుకోకపోవడం పట్ల మండల ప్రజలు పలు అనుమానాలు వ్యక్త పరుస్తున్నారు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న తమ సొంత భూమిలో మట్టి తీసుకుంటేనే అడ్డుకునే అటవీ అధికారులు ఏకంగా అటవీ భూమిలో దర్జాగా మట్టి తొవ్వుకోవడానికి ఓ అధికారి సహకరిస్తున్నట్లు మండల వ్యాప్తంగా గుసగుసలు వినిపిస్తున్నాయి గతంలో అక్రమ మట్టి తరలింపుపై ఉన్నత అధికారులు ఓ సంబధిత అధికారిపై చర్యలు తీసుకున్నా ఆ అధికారి తీరు మారడం లేదు రాత్రి పగలు విధులు నిర్వహిస్తున్నాం అని చెప్పుకునే అధికారులు కొత్తగా పోడు చేస్తున్న, అక్రమంగా మట్టి తరలిస్తున్న చూసిచూడనట్లు వ్యవహరించడంపై పలువురు అనుమానం వ్యక్తం చేస్తూ మండల ప్రజలు మండిపడుతున్నారు

## దాతల సహకారం అభినందనీయం

నరసింహులపేట, ఆగస్టు 21, ప్రభాత వార్త



పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని ఎంపీడీవో రాధిక ఎంఈఓ రామ్మోహనావు అన్నారు. గురువారం మండలంలోని మండల పరిషత్ బోడక తండా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తొర్రూర్ టీచర్స్ లయన్స్ క్లబ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సహకారంతో పదివేల విలువగల స్కూల్ బ్యాగులు మరియు టై బెల్టులు పంపిణీ చేసి అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తున్నారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యను అందించడం జరుగుతుందని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహిపాల్ రెడ్డి తొర్రూర్ టీచర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న పి ఆర్ టి యు టి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ ఉపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి వినోద్ కుమార్ అమ్ము ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బానోత్ తిజారి సిఆర్పి శేష్ కుమార్ అంగన్వాడి టీచర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవించడం గొప్పలోచన

తొర్రూరు ఆగస్టు 21 ప్రభాత వార్త



వృద్ధులను గౌరవించాలని, వారి పట్ల నిరక్ష్యంగా వ్యవహరించొద్దని, వృద్ధులను గౌరవించడం గొప్పలోచన అని సమాజంలో ప్రతి ఒక్కరు వృద్ధులను గౌరవిద్దామని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల తెలిపారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలో వృద్ధులను సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయో వృద్ధుల విజ్ఞానం, వారి అనుభవం నేటి తరానికి మార్గదర్శకమన్నారు. వారు ఎలాంటి ఒత్తిడికి లోనవకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. వృద్ధాప్యంలో వయోవృద్ధులకు చేయూత అందిస్తూ వారు ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత కుటుంబసభ్యులపై ఉందన్నారు. ఈ విషయంలో వయోవృద్ధులకు ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తే సీనియర్ సిటిజన్ యాక్ట్ ప్రకారంగా చర్యలు ఉంటాయన్నారు. సంస్థ ప్రతినిధులు, తండా వాసులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు మహాధర్న పోస్టర్ ఆవిష్కరణ

నరసింహుల పేట, ఆగస్టు 21, ప్రభాత వార్త




సిపిఎస్ రద్దుకై సెప్టెంబర్ 1న ఇందిరా పార్కులో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు సంబంధించిన పోస్టర్ గురువారం మండల విద్యా వనరుల కేంద్రం ముందు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ మాట్లాడుతూ సిపిఎస్ పెనుభూతాన్ని పారద్రోలి పాత పెన్షన్ విధానాన్ని సాధించుట కొరకు పిఆర్టియు టిఎస్ రాష్ట్ర శాఖ మరియు శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు ఒకటిన చలో ఇందిరా పార్క్ హైదరాబాద్ ఏర్పాటు చేసే ధర్నాకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ రాష్ట్ర బాధ్యులు కొండేటి శ్రీనివాస్ రెడ్డి ఎల్లారెడ్డి నర్సింహారెడ్డి జిల్లా బాధ్యులు హనుమాన్ల వెంకట్ రెడ్డి భూక్య నగేష్ మైపాల్ రెడ్డి యాక సాయిలు శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి భూమిని కాపాడండి

తొర్రూరు ఆగస్టు 21 ప్రభాతవార్త



కబ్జాదారుల నుండి నా భూమిని రక్షించాలని రైతు బాబురావు ఆవేదన వ్యక్తం చేశారు జాతీయ ఎస్టి కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయకులను కలిసి న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు అనంతరం బాబురావు మాట్లాడుతూ మండలంలోని వెల్లికట్టె గ్రామ శివారులో రెండు ఎకరాల భూమిపై కబ్జా ప్రయత్నం జరుగుతోందని అన్నారు. సర్వే నంబర్ 185/సి/3/2 లోని రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి, పట్టాదారు పాస్‌బుక్ కూడా పొందానని ఆయన తెలిపారు. తన భూమిలోకి అనుమాండ్ల రాంరెడ్డి, బిళ్ళ యాదిరెడ్డి, అలమంద శ్రీనివాసరెడ్డి, కందుకూరి కృష్ణమూర్తి, శ్రీరామ్ ప్రవీణ్, తుమ్మ శిరీష, రాధ తదితరులు సర్వే నంబర్ 162, 168లో ప్లాట్లు కొనుగోలు చేశామని చెబుతూ తన భూమిని ఆక్రమించాలని ఆరోపించారు. నా భూమిపై తొర్రూరు కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగానే, వారు కబ్జా ప్రయత్నాలు చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని . కబ్జాదారుల నుంచి నా భూమిని రక్షించి. న్యాయం చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ను కలవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జె. బద్రు, జే. శ్రీను, జె.లచ్చిరాం, జె.నారన్ మరియు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎస్సై ఉపేందర్ ను వివరణ కోరగా ఆధారాలను బట్టి జాటోత్ బాబురావు పై కేస్ ఫైల్ చేసినట్లు ఆయన తెలిపారు.

## వృద్ధ మహిళపై కోతుల గుంపు దాడి

ఇనుగుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త



జన నివాసాల మధ్య కోతల గుంపుల సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు మండల కేంద్రంలో కోతులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి రోడ్ల పై ఒంటరిగా వెళ్లే మహిళలు, వృద్ధులు, విద్యార్థులను గాయ పరుస్తున్నాయి మండల కేంద్రంలోని కందునూరి మల్లికాంబ బాధిత మహిళ మాట్లాడుతూ గురువారం ఇంటి ఆవరణంలో బట్టలు ఆర వేసినవి తీయదానికి పోయే సరికి దాదాపు 20 కోతుల గుంపు ఒక్కసారిగా దాడికి పాల్పడి రక్తాలు కారె విధంగా కరిచాయని దీంతో కింద పడటంతో చేయకూడ విరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇంట్లో వారు స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లినట్లు తెలిపారు ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ నిత్యం కోతులు, కుక్కల దాడిలో అనేకులు బాధితులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు ఇప్పటికైనా అధికారులు, నాయకులు కోతుల బెడద నుంచి తమను కాపాడాలని మండల కేంద్రంలోని ప్రజలు వేడుకుంటున్నారు.

## కుటీర నిర్మాణానికి విరాళం

నర్సింహులపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అయ్యప్ప భక్తుల కుటీర నిర్మాణానికి నర్సింహులపేట గ్రామ మాజీ సర్పంచ్ కాలసాని దామోదర్ రెడ్డి తన వంతు సహాయంగా రూ. 25 వే నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి గురుస్వాములు మొగులగాని యాదగిరి, ఎరనాగి రమేష్, గురుస్వామి, కల్లెడ రమేష్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ బొల్లం రమేష్ బాబు, వేణు తదితరులు ఉన్నారు.



# నేడు గంగారం మండలంలో పర్యటించనున్న మంత్రి సీతక్క

*గంగారం ఆగస్టు 22 ప్రభాతవార్త*

నేడు శుక్రవారం రోజున ఉదయం 10,గంటలకు గంగారం మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో భవనానికి భూమి పూజ మరియు నూతన రేషన్ కార్డుల పంపిణీ అనంతరం పుట్టలభూపతి గ్రామానికి నూతన బీటీ రోడ్డు పనులను ప్రారంభత్స వ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క రానున్న సందర్బంగా గంగారం మండలం లోని మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా, నియోజకవర్గ,బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు, అదేవిధంగా అన్ని అనుబంధ సంఘాలు (ఎస్సి), ఎస్టీ, బీసీ, మైనార్టీ, కిసాన్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, నాయకులు అధిక సంఖ్య లో పాల్గొని ఈ యొక్క కార్యక్రమం ను విజయవంతం చేయాలని గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు




## యూరియా సరఫరాలో పాలకులు విఫలం

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*




ఈ వ్యవసాయ సీజన్‌లో రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ ఆరోపించారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత, కేంద్ర ప్రభుత్వ పక్షపాత వైఖరి స్పష్టంగా కనబడుతున్నాయని విమర్శించారు. గూడూరులో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా ఇప్పటి వరకు కేవలం మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా కావడం ఇందుకు నిదర్శనమన్నారు. యూరియా కోసం ప్రతిరోజు తెల్లవారుజాము నుండే పిఎసిఎస్ కేంద్రాల వద్ద రైతులు క్యూలైన్లలో నిలుచున్నా అందరికీ యూరియా అందకపోవడంతో వేసిన పంటలకు అదను దాటుతున్నదన్న ఆందోళన తప్పడం లేదన్నారు. తమకు యూరియా సరిపడా ఇవ్వాలని రైతులు రోడ్లెక్కి నిరసన తెలుపుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం భాధాకరమన్నారు. రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది బిజెపి ఎంపిలు, అందులో ఇద్దరు మ ంత్రులుగా ఉన్నపపటికీ వారు తెలంగాణా రైతులు యూరియా కొరకు పడుతున్న అవస్థల గురించి మాట్లాడకపోవడం సరైందికాదన్నారు. ఇప్పటికైనా రైతులకు సకాలంలో సరిపడా యూరియా అందేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి సమస్య పరిష్కరించాలని కోరారు. సీజనల్ వ్యాధుల నివారణ కొరకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకుపోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో వీరస్వామి, బుచ్చిరామయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

## వికలాంగుల మహాగర్జనకు తరలిరావాలి

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*



హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో సెప్టెంబర్ 9న నిర్వహిస్తున్న వికలాంగుల మహాగర్జనకు జిల్లా నుండి పెద్దెత్తున తరలిరావాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు చేయూత కింద పంపిణి చేస్తున్న పెన్షన్ల మొత్తాన్ని పెంచకుండా ప్రభుత్వం చేస్తున్న జాప్యంపై వృద్దులు, వికలాంగులు, వితంతువులతో పాటు ఇతర చేయూత పెన్షన్‌దారులు తమ గళం వినిపించేందుకు ఈ మహాగర్జన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు రూ. 6వేలు, వృద్దులు, వితంతువులకు రూ. 4వేల చొప్పున పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ నాయకులు పాశం సాంబయ్య, ప్రభాకర్, శ్రీరాములు, వెంకన్న, లక్ష్మణ్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పురుగులమందు తాగి మృతి

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామానికి చెందిన ఈసం రవి పురుగులమందు తాగి మృతి చెందినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. పెళ్లి కాకుండా ఒంటరితనంతో మగ్గుతూ అనారోగ్యం బారిన పడిన రవి జీవితంపై విరక్తి చెంది ఈనెల 20న సాయంత్రం ఇంట్లో ఉన్న పురుగులమందు తాగి మృతి చెందగా అతని తమ్ముడు నర్సింహరావు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఎరువుల దుకాణం ద్వారా యూరియా

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*



మండలంలోని గుండెంగ గ్రామంలోని ఓ ఎరువుల దుకాణంలో అందుబాటులో ఉన్న యూరియాను సబ్సిడీ ధరకే వ్యవసాయాధికారులు రైతులకు పంపిణి చేసారు. మండలంలో యూరియా కొరకు రోజురోజుకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో రైతులను సంతృప్తి పరచే దిశగా వ్యవసాయాధికారులు అన్ని కోణాల్లో తమ ప్రయత్నాలు చేస్తున్నారు. గుండెంగ గ్రామంలోని ఎరువుల దుకాణంలో వంద యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నట్లు తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ వాటిని రైతులకు పంపిణి చేసేందుకు చర్యలు చేపట్టారు. ఎరువుల డీలర్లు ఒప్పించి సబ్సిడీ రేటుపైనే ఆ వంద బస్తాలను రైతులకు అందజేసారు. యూరియా అవసరమున్న ప్రతి రైతుకు యూరియా ఇప్పించాలనే తపనతోనే తాము పని చేస్తున్నామని, రైతులు, ప్రజలు అర్థంచేసుకొని తొందరపడకుండా సంయమనం పాటించాలని కోరారు. కాగా గుండెంగ డీలరుకు యూరియా లోడ్ వస్తున్నట్లు తెలుసుకున్న అధికారులు పంపిణికి చర్యలు చేపట్టారు. ఎడిఎ శ్రీనివాస్, తహసిల్దార్ నాగభవాని, ఎఒ అబ్దుల్‌మాలిక్, ఎఎస్ఐ బిచ్చానాయక్‌ల ఆధ్వర్యంలో వంద బస్తాల యూరియా పంపిణి చేసారు.

## నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*




సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల పెద్దలతో పాటు పిల్లలు కూడా అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని గూడూరు సిఐ సూర్యప్రకాష్ కోరారు. మండలంలోని మర్రిమిట్ట శివారులో నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకులంలో గురువారం నిర్వహించిన పోలీస్ కళాజాగృతి బృందం కార్యక్రమంలో సిఐ మాట్లాడారు. మూఢ నమ్మకాలను పట్టించుకోవద్దని, మానవ అక్రమరవాణా గురించి తెలుసుకొని అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పోలీస్ హెల్ప్‌లైన్ నంబర్లను ఉపయోగించుకోవాలని, సైబర్ మోసాలకు గురయ్యే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. ఇవే అంశాలపై కళాబృందం వారు తమ పాటలు, నాటికల ద్వారా విద్యార్థినులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నాగ ప్రసన్న కుమారికి డాక్టరేట్

*సూర్యాపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త*

పట్టణానికి చెందిన కల్తి నాగ ప్రసన్న కుమారి ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, ఇస్రో చైర్మన్ నారాయణన్, యూనివర్సిటీ వీసీ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఖమ్మం జిల్లా ఇల్లందుకు చెందిన కల్తి పాపయ్యలన సూయల కుమార్తె డిగ్రి వరకు భద్రాచలంలో చదివి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ చేసి పీహెచ్‌డీ కూడా అక్కడే పూర్తి చేసి డాక్టర్ పట్టా అందుకుంది. ప్రొఫెసర్ నరేంద్రబాబు ఆధ్వర్యంలో పరిశోదనకు డాక్టరేట్ అందుకున్నట్లు తెలిపారు. ఆమె ప్రస్తుతం షాద్‌నగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

## దిగ్విజయంగా శ్రీకృష్ణ భగవానుడి ప్రతిమ ఊరేగింపు

*ఆగస్టు 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హన్మకొండ ఉత్సవ కమిటీ ఆధ్వర్యం న హనుమకొండ టౌన్ వెంకటేశ్వర కాలనీ లో శ్రీ కృష్ణ భగవానుడి ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం దిగ్విజయం గా జరిగింది. కృష్ణం వందే జగద్గురుమ్, త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హన్మకొండ జమ్మికుంట ఉత్సవ కమిటీ ఆధ్వర్యం న హనుమ కొండ పట్టణం లోని వడ్డెపల్లి చర్చి రోడ్, రాయల్ హుక్ వెనుక, వెంకటేశ్వర కాలనీ ఫేస్ 2 రోడ్ నెంబర్ 4 దగ్గర వేదిక నిర్మించి ఆగస్టు 16 వ తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమిరోజు న శ్రీ కృష్ణ ప్రతిమను కొలువు దీర్చి 6 రోజులు నిత్య పూజలు చేసి 6 వ రోజు అనగా గురువారం ఆగస్టు 21 తేదీన గురువారం నాడు శ్రీ కృష్ణ స్వామి ఊరేగింపు కార్య క్రమం ఘనంగా జరిగింది. వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 4 నుండి బయలుదేరి వి.బి.వీ కాలనీ ఫేస్ 2 రోడ్ నెంబర్ 2 మీదుగా వికాస్ నగర్ మీదుగా రోడ్ నెంబర్ 16 నుండి శివాలయం స్ట్రీట్ వరకు వెళ్ళి తిరిగి శ్రీ కృష్ణ ప్రతిమ వేదిక ప్రాంగణం వద్దకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు భక్తుల కోలాటాలు తో, సన్నాయిల తో , భగవద్గీత శ్లోక నినాదాల తో , జయ జయ ధ్వానాలు మధ్య ఊరేగింపు జరిగింది. కార్యక్రమం తో వేడుకలు ముగిశాయి.

## యూరియాను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు

*గంగారం ఆగస్టు 21 ప్రభాతవార్త,*



రైతు వేదికలో గురువారం ఏర్పాటు చేసిన పురుగుల మందుడీలర్ల సమావేశానికి వ్యవ సాయ శాఖ అధికారి వేణు యాద వ్,గంగారం తహసీల్దార్ బాలకి షన్,ఎస్ ఐ రవికుమార్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,డీలర్లు యూరియాను బ్లాక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రతి డీలర్ యూరియాను వ్యవసాయశాఖ అధికారి పర్యవేక్షణలో ఆమ్మకాలు చేయాలని స్టాక్ రిజిస్ట్రార్ బిల్ బుక్స్ ను సక్రమంగా నిర్వహించాలని,ఫిజికల్ స్టాక్,ఈ పాస్ మిషెన్ స్టాక్ లను ఎప్పటికప్పుడు సరిచేసుకోవాలి ఎలాంటి అవకతవకలు జరిగిన వారి పై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో ఏఇఓ,లు ధరనిష్,కిషోర్,సంతోష్,డీలర్లు పాల్గొన్నారు

## గంగారంలో జాతీయ ఆరోగ్య మిషన్ కేంద్ర బృందం సందర్శన

*గంగారం ఆగస్టు 21 ప్రభాతవార్త,*



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం జాతీయ ఆరోగ్య మిషన్ కేంద్ర బృందం సందర్శించి గ్రామంలో క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి , మలేరియా, డెంగ్యూ, భోధ వ్యాధి,ఇమ్యునైజేషన్ టీకాలు, మాతృ శిశు ఆరోగ్య సంరక్షణ, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ కార్యక్రమం మీద సమీక్ష చేసారు, క్షేత్ర సందర్శన చేసి సబ్‌సెంటర్ పరిదిలోని కార్యక్రమాలని ప్రజలకు చేరుతున్నయ లేదా అని ప్రజలని అడిగి తెలుసుకున్నారు .గ్రామ పారిశుధ్యం మరియు ధోమల లార్వ ఉండకుండా తీస్తుకుంటున్నజాగ్రత్తలను కూడా పరిశీలించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వరుణ్ విజయ్, డా.లక్ష్మణ్ ఎన్ హెచ్ ఎమ్ కేంద్ర బృందం డీపీఓ నీలోహన డా.ప్రత్యూష,డాక్టర్ శ్రీకాంత్ మెడికల్ అధికారులు, డాక్టర్ సూర్యం ఆయుష్ వైద్య అధికారి, లక్ష్మి స్టాఫ్ నర్సు,మరియరాణి, హెచ్ వి.మోహన్, రాంబాబు, శ్రీరాములు, వనజ తదితరులు పాల్గొన్నారు



## బాలబాలికల సంరక్షణ సామాజిక బాధ్యత

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :

బాలలరక్షణ అనేది ప్రతీఒక్కరి సామాజిక బాధ్యత అని, వారి భవిష్యత్తును సురక్షితంగా, సంతోషంగా మార్చడానికి అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం బాలబాలికల రక్షణ, మానవ అక్రమరవాణా అనే అంశాలపైన ప్రజ్వలఎన్జీవో, ఏకాశిల బిఆర్ కాలేజ్‌లో జిల్లా రిసోర్స్ పర్సన్‌లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా హాజరై మాట్లాడుతూ జిల్లాలోఉన్న ప్రతీచిన్నారి రక్షణ ప్రథమ కర్తవ్యంగా అందరూ పరిగణించాలన్నారు. చిన్నారుల ప్రాథమిక అవసరాలు తీరుస్తూనే శారీరక, మానసిక లేదా లైంగిక వేధింపులకు గురికాకుండా చూసుకోవడం కూడా అత్యంత ప్రాధన్యమన్నారు. పిల్లలకు విద్య, వైద్యం, ఆహారం, ఆశ్రయం పొందే హక్కుఉందని, వారు హింస, దోపిడీ, అక్రమ రవాణాకు గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. బాలల రక్షణకు అధికారుల కృషితో పాటు సమాజంనుండి కూడా సహకారం తప్పనిసరిగా ఉండాలన్నారు. వివిధ కార్యక్రమాల ద్వారా బాలబాలికల సంరక్షణ కోసం ఉన్నచట్టాలు, విధానాలను, రక్షణ సేవలను, హక్కుల గురించి అవగాహన కల్పించాలన్నారు. బాలల రక్షణ విద్యార్థి దశలో క్లిష్టమైనదని, బాలబాలికలు 12సంవత్సరాల పాటు పాఠశాలల్లో గడుపుతారని అందుకని పాఠశాల యాజమాన్యం, పిల్లల తల్లిదండ్రులు వారిసంరక్షణ కోసం ప్రధాన భూమికను నిర్వహించాలన్నారు. అన్నిరకాల నిర్లక్ష్యం, క్రూరత్వం, దోపిడీల నుంచి బాలలకు రక్షణ కల్పించాలని, ఏరకమైన అక్రమ రవాణాకు వారు గురికాకుండ చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అవగాహన సదస్సులో అభ్యసించిన అంశాలను... కాంప్లెక్స్ సమావేశాలు, తల్లిదండ్రులతో జరిగే సమావేశాలలో చర్చించి వారికి కూడా అవగాహన కల్పించాలన్నారు. మానవ అక్రమరవాణా ఏవిధంగా జరుగుతుంది, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అసాంఘిక కార్యకలాపాలను పాల్పడే వారి బారిన పడకుండా ఎలాజాగ్రత్తగా ఉండాలి, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే ఏంచేయాలో తదితర మానవ అక్రమ రవాణా నిరోధ అంశాలపైన ప్రతీపాఠశాల, కళాశాలలో అలాగే వివిధ సామజిక కార్యక్రమాలలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియా బేగం, సెంటర్ ఇంచార్జ్ మల్లిఖార్జున్, ప్రజ్వల ఎన్జీవో ప్రతినిధులు అంబర్ సింగ్, కృష్ణవేణి, రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణహితమైన మట్టి



వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి చేపట్టిన మట్టి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వలన జల కాలుష్యం ఏర్పడి జీవవైవిధ్యానికి నష్టం కలుగుతుందని సూచించారు. ఈ సందర్భంలో ప్రజలందరూ మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. వినాయక చవితి పర్వదినాన్ని ఆధ్యాత్మికంగా, ఆనందోత్సాహంగా జరుపుకోవడంతో పాటు పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పండుగ రోజు 2 వేల మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, బిసి సంక్షేమ శాఖ అధికారి క్రాంతి కిరణ్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి దిశగా పనుల జాతర కార్యక్రమం ఏర్పాట్లు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాల అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు చేపట్టిన పనుల జాతర 2025 కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం నుండి ఆగస్టు 22వ తేదీన నిర్వహించనున్న పనుల జాతర 2025 కార్యక్రమంపై ఎంపిడిఓలు, ఎంపీఓలు, డిపిఓ, పీఆర్ ఇంజినీర్లు, ఏపీఓలతో వీడియా కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలల్లో 3.93 కోట్ల వ్యయంతో 1075 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025 లో భాగంగా ఆగస్టు 22న పంచాయతీ రాజ్ !! గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెట్టాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఆగస్టు 22న కనీసం ఒక పనికి భూమి పూజ చేయాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి



హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన దివ్యాంగుల కుటుంబాలను గుర్తించి వారిని సన్మానించాలన్నారు. గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారిశుద్య కార్మికులను గుర్తించి సమావేశంలో వారిని సన్మానించాలని తెలిపారు. అలాగే గ్రామంలో స్వచ్ఛందంగా చెట్లు పెంపకంలో పాల్గొని ఇతరుల భాగస్వామ్యతో పచ్చదనాన్ని పెంపొందించడానికి తోడ్పాటు అందించిన వ్యక్తులను, కుటుంబాలను గుర్తించాలని వారిని కూడా సన్మానించాలని సూచించారు. నీటి సంరక్షణ మరియు భూగర్భ జలాలు పెంచే పనులను చేపట్టిన లబ్ధిదారులను గుర్తించి వారికి కూడా సన్మానం చేయాలన్నారు. ఫలవనాలు వనమహోత్సవం కింద ఈత మొక్కలు, తాడిచెట్లు మరియు పండ్ల తోటలు పెంపకం లాంటి పనులను చేపట్టాలన్నారు. గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి ్మ, డిఆర్డిఓ బాల కృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వేముకటేశ్వర్లు, అన్ని మండలాల ఎంపిడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, పీఆర్ ఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల బస్సు భవన్ ముట్టడి విజయవంతం

### వరంగల్ రీజియన్ నుంచి భారీగా పాల్గొన్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు

### ఎండి సజ్జనార్ కి మెమొరడం సమర్పించిన రిటైర్డ్ ఉద్యోగులు

### సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్



ఆగస్టు 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

దీర్ఘకాలికంగా ఉన్న తమ పరిష్కార సమస్యల పరిష్కారం కోసం ఆర్టిసి ఉద్యోగులు గురువారం తలపెట్టిన బస్సు భవన్ ముట్టడి, మరియు శాంతియుత నిరసన ప్రదర్శన విజయవంతమైందని రిటైర్డ్ ఉద్యోగుల కమిటీ సభ్యులు చంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ యూనియన్ లతో సంబంధం లేకుండా రిటైర్డ్ అయిన కార్మికులతో ఏడుగురు సభ్యులతో ఓ కమిటీ వేశామని అన్నారు. ఆ కమిటీ తరఫున గురువారం జరిగిన బస్సు భవన్ ముట్టడితో పాటు శాంతియుత నిరసన ప్రదర్శన విజయవంతమైందని, రాష్ట్రవ్యాప్తంగా వివిధ డిపోల్ల నుండి రిటైర్ అయిన ఉద్యోగులు సుమారు 1500 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు అని అన్నారు. గురువారం రిటైర్డ్ కొత్తగూడెం డిపో మేనేజర్ చంద్రారెడ్డి నాయకత్వంలో ఏడుగురు కమిటీ సభ్యులు ఎండి వి. సజ్జనార్ ని కలిసి 14 డిమాండ్ లతో కూడిన మెమోరాండం సమర్పించారు. ప్రధానంగా రిటైర్ అయిన ఉద్యోగులకు ఆర్పిఎస్ 2017 ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, 2025 జూలై వరకు టెర్మినల్ లీవ్ ఎన్కాష్మెంట్ చెల్లించాలని, గ్రాడ్యుటీ, సిసిఎస్, పిఎఫ్, ఎస్బిటి, ఎస్.ఆర్.బి.ఎస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్సులో భార్యాభర్తలిద్దరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని, ఆర్టీసీ తార్నాక హాస్పిటల్ లో సంవత్సరానికి ఒకసారి ఫుల్ బాడీ చెకప్ చేయించాలని తదితర 14 అంశాలతో కూడిన డిమాండ్ల మెమోరాండం ఎండికి సమర్పించడం జరిగింది. అనంతరం ఎం.డి , స్పందిస్తూ అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని, తక్షణమే రిటైర్డ్ ఉద్యోగులకు లీవ్, ఎన్కాష్మెంటు రిలీజ్ చేస్తున్నామని అన్నారు. అలాగే 2017 ఆర్ పి ఎస్ ఏరియర్స్, గ్రాడ్యుటీ తోపాటు వారికి రావాల్సిన బకాయిలను ఆడిట్ చేస్తున్నామని అతి త్వరలో వారికి బకాయిలు అందిస్తామని హామీ ఇచ్చారు. మిగిలిన సమస్యలు కూడా పరిశీలిస్తామని ఎండి సజ్జనార్ తెలియజేయడంతో సానుకూలంగా స్పందించిన ఎండి వి. సజ్జనార్ కి కమిటీ సభ్యుల తరఫున మహబూబాబాద్ డిపో రిటైర్డ్ డిప్యూటీ సూపర్డెంట్ పి. లక్ష్మయ్య ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం కార్మికుల ఉద్దేశించి పి. లక్ష్మయ్య మాట్లాడుతూ త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎండి వి. సజ్జనార్ సానుకూలంగా స్పందించారని, ముఖ్యంగా లీవ్ ఎన్కాష్మెంట్ ఒకటి రెండు రోజుల్లో రిలీజ్ చేస్తామని అన్నారని, అలాగే 2017 ఆర్ పి ఎస్ ఏరియర్స్, గ్రాడ్యుటి త్వరలోనే ఇస్తామని, అలాగే తార్నాక హాస్పిటల్లో భార్యాభర్తలిద్దరికీ ఫ్రీ మెడికల్ చెక్ అప్ చేయిస్తామని, త్వరలోనే సూపర్ లగ్జరీ బస్సు ప్రయాణం గురించి ప్రభుత్వంతో చర్చిస్తామని ఎండి సజ్జనార్ అన్నారని పట్టాభి లక్ష్మయ్య తెలియజేశారు.

ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి వరంగల్ రీజన్ నుంచి భారీగా వచ్చిన రిటైర్ ఉద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన సుమారు 1500 మంది రిటైర్ ఉద్యోగాలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చంద్రారెడ్డి రిటైర్డ్ డిపో మేనేజర్, రంగారావు అకౌంట్ ఆఫీసర్, పట్టాభి లక్ష్మయ్య డిప్యూటీ సూపర్డెంట్ , వెంగళ కనకయ్య డిప్యూటీ సూపర్డెంట్, హమీద్ రిటైర్డ్ కండక్టర్, నజీరుద్దీన్ రిటైర్డ్ సూపర్డెంట్, కే. ప్రకాష్ రిటైర్డ్ సూపర్నెంట్ ఏడుగురు తో పాటు వరంగల్ రీజియన్ ముఖ్య నాయకులు బి ఎన్ రావు, పి. మనోహర్, ఎం. ఎస్. రావు, గుర్తుర వెంకన్న, వి. కే .స్వామి, అమరేందర్ రెడ్డి, పి రవీందర్, పాపయ్య, విశ్వనాథం, సోమయ్య, శంకరయ్య తదితరుల లతోపాటు వరంగల్ రీజియన్ నుండి 400 మంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొనగా, రాష్ట్రవ్యాప్తంగా 1500 మంది ఉద్యోగులు పాల్గొన్నారని పట్టాభి లక్ష్మయ్య స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు.

